మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



రెండు పడకల ఇండ్ల ఎంపికలో ఎలాంటి అవకతవకలు జరగకుండా

# అర్హులైన లబ్ధిదారులకు లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక

● గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**గద్వాల ప్రతినిధి,ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** జిల్లాలో రెండు పడకల ఇండ్ల ఎంపికలో ఎలాంటి అవ కతవకలు జరగకుండా అర్హులైన లబ్దిదారులకు తప్పక న్యాయం జరిగేలా లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక జరుగుతుందని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. శనివారం పాత ఎంపిడిఓ కార్యా లయంలో రెండు పడకల ఇళ్ల లబ్దిదారుల లాటరీ ద్వారా ఎంపిక కార్యక్రమానికి జిలల్లా కలెక్టర్‌తో పాటు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్‌తో కలిసి లాటరీ తీసి లబ్దిదారులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 771 డబుల్ బెడ్ రూం ఇళ్ల మంజూరులో ఎలాంటి అవకతవకలు జరగకుండా అధికారులు పూర్తి స్థాయిలో విచారించి ఎంపిక చేస్తున్నామని తెలిపారు. 65 వికలాంగుల దరఖాస్తులకు వారి కోటా ప్రకారం 39 మంది లబ్దిదారులను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంపికైన లబ్దిదారులపై ఎవరైనా అబ్జెక్షన్ చేస్తే వారంలో ఎంక్వయిరీ చేస్తామన్నారు. ఎంపికైన కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు, ఆదాయం సర్టిఫికెట్,కులం సర్టిఫికెట్ అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు సోమవారం జరిగే వార్డు సభలలో ఇవ్వాలని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదవారి కల నేడు నెరవేరిందని అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్‌రూ ఇల్లు అందుతుందని తెలిపారు.రాజకీయాలకతీతంగా ఎలాంటి మధ్యవర్తిత్వం లేకుండా మూడుసార్లు లబ్దిదారుల విచారణ పూర్తి చేసి లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంపిక కాని వారు నిరుత్సాహ పడకూడదని, వారికి సంత స్థలం ఉంటే ప్రభుత్వం గృహలక్ష్మి పథకం కింద మంజూరు చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో లబ్దిదారు చేత డిప్ తీయించగా ఆమె పేరే రావడం విశేషం. కార్యక్రమంలో 65 మంది దరఖాస్తులు విచారణ చేయ గా 39 కోటాలోని లబ్దిదారులకు లాటరీ పద్దతి ద్వారా ఎంపిక చేయడం జరిగిందని పట్టణంలోని అన్ని వార్డులలో లాటరీ పద్దతిద్వారా లబ్దిదారులను అధికారులు ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, జడ్పీ సీఈఓ ముసాయిదాబేగం, ఆర్డీఓ రాములు, తహసిల్దార్ వెంకటేశ్వర్లు, కమిషనర్ నరసింహ పాల్గొన్నారు.


లాటరీ తీసిన గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి


హాజరైన లబ్ధిదారులు

## ఓపెన్ స్కూల్ పదవ తరగతి, ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్

**గద్వాల ప్రతినిధి,ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ నిర్వహించే పదవ తరగతి, ఇంటర్ పరీక్షలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశం హాలులో డిఈఓ, ఇంటర్మీడియట్ నోడల్ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో ఏప్రిల్ 25 నుండి మే 4 వరకు నిర్వహించే ఓపెన్ పదవ తరగతి, ఇంటర్ పరీక్షలకు అనిన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని, శాఖల వారిగా చేయాల్సిన పనులను సంబంధిత అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో పదవ తరగతికి సంబంధించి 439 మంది విద్యార్థులు, ఇంటర్‌కు సంబంధించి 740 మంది విద్యార్థులు ఓపెన్ పరీక్షలు రాస్తున్నారని, జిల్లాలో పరీక్షల నిర్వహణకు 5 సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, పదవ తరగతికి సంబంధించి గవర్నమెంట్ హైస్కూల్ బాలుర గద్వాల, ప్రభుత్వ ప్రాక్టీసింగ్ హైస్కూల్ గద్వాల, ఇంటర్‌కు సంబంధించి ప్రభుత్వ హైస్కూల్ (బాలికలు), విశ్వేశ్వరయ్య మెమోరియల్ హైస్కూల్ మొత్తం 5 సెంటర్లలో పరీక్ష నిర్వహణకు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాలలో పరీక్ష సమయలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చూడాలని అన్నారు. అన్ని సెంటర్‌లలో తాగునీటి వసతి ఏర్పాటు చేయాలని, వైద్య సేవలందించేలా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. పోలీస్ బందోబస్తుతో ప్రశ్నా పత్రాలను పరీక్షా కేంద్రా లకు పంపిణీ చేయాలని ప్రతి సెంటర్‌కు పోలీస్ సిబ్బందిని బందోబస్తుగా ఏర్పాటు చేయాలన్నారు. కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్షా కేంద్రాలకు ఫ్లయింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేసి పరీక్షల నిర్వహణపై నిఘా ఉంచాలని రెవెన్యూ పోలీస్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో డిఎస్పీ రంగస్వామి, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి హృదయరాజు, జిల్లా విద్యాధికారి సిరాజుద్దిన్, శ్రీనివాసులు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.


అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

## సెల్‌ఫోన్ పోతే ఆందోళన వద్దు

● మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ కె. నరసింహ

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** సెల్ ఫోన్ చోరీకి గురైతే ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎస్పీ నరసింహ తెలిపారు. శనివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్‌లో ఎస్పీ జిల్లాలోని పోలీస్ సిబ్బంది సిఇఐఆర్ (సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటి రిజిస్ట్రర్)అనే కొత్త పోర్టల్‌పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ సిఇఐఆర్ గురించి వివరిస్తూ ఈ అప్లికేషన్ ముఖ్యంగా మొబైల్ ఫోన్ పోయినప్పుడు అట్టి మొబైల్ ఫోన్ పట్టుకోవడానికి చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. ఫోన్‌లను వెతికి పట్టుకోవడానికి జిల్లా పోలీస్ యంత్రాంగం ఇప్పటికే పలు రకాల సాంకేతిక అంశాలను ఉపయోగిస్తుందని అయితే కొత్తగా టెలికాం డిపార్టుమెంట్ కొత్తగా ప్రవేశపెట్టిన ఈ సిఇఐఆర్ అనే పోర్టల్‌ను డిపార్టుమెంట్ ఆఫ్ టెలికాం, రాష్ట్రస్థాయి సిఐడి (క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్టుమెంట్) ద్వారా చరవాణి ఎక్కడైనా పోగొట్టుకున్న లేదా చోరీకి గురైనా అట్టి చరవాణిలను వెతికి పట్టుకోవడానికి ఎంతో చేయూతనిస్తుందని అన్నారు. వినియోగదారుల డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. సిఇఐఆర్.జిఓవి.ఇన్ వెబ్‌సైట్‌లో లాగిన్ కావాలి. అందలో రెక్వెస్ట్ ఫర్ బ్లాకింగ్ లాస్ట్/ స్టోలెన్ పోయిన చరవాణిలోని నంబర్లు, ఐఎంఈఐ నంబర్లు, కంపెనీ పేరు, మోడల్, కొన్న బిల్లు అప్‌లోడ్ చేయాలి. మొబైల్ ఏ రోజు ఎక్కడ పోయింది, రాష్ట్రం, జిల్లా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన వివరాలు నమోదు చేయాలి. చివరగా వినియోగదారుడి పేరు, చిరునామా, గుర్తింపు కార్డు, ఈ మెయిల్ ఐడి, ఓటిపి కోసం మరో చరవాణి నంబర్ ఇవ్వాలి. ఇదంతా పూర్తయిన తర్వాత ఒక ఐడి నంబర్ వస్తుంది. సంబంధిత ఐడి ఫోన్ స్టేటస్ తెలుసుకోవచ్చు. మొబైల్ ఏ కంపెనీ అయినా సీఈఐఆర్ విధానం ద్వారా ఫోన్‌పని చేయకుండా చేస్తుంది.చరవాణి దొరికిన తర్వాత వినియోగదారుడు అదే వెబ్‌సైట్‌లోకి వెళ్లి అన్‌బ్లాక్/ ఫౌండ్ మొబైల్ లింక్‌పై క్లిక్ చేయాలి.ఐడి నమోదు చేయగానే ఫోన్ అన్‌బ్లాక్ అవుతుంది. అదేవిధంగా ఎవరైనా సెకండ్ హాండ్ ఫోన్‌లు కొనే ముందు అప్లికేషన్ ఫోన్ వివరాలను అనగా ఐఎంఇఐ నంబర్లు నమదు చేసి చెక్ చేసుకోవాలని తద్వారా ఫోన్ స్టేటస్ తెలుస్తుందని అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీరాములు, డీఎస్పీలు మహేష్, ఆదినారాయణ, జివి రమణ రెడ్డి, జిల్లా ఐటికోర్ టీం సిబ్బంది, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.


పోర్టల్ గురించి వివరిస్తున్న ఎస్పీ నరసింహ

## రూ.2.50 లక్షల ఎల్‌ఓసీ అందజేసిన మంత్రి


ఎల్‌ఓసీ అందజేస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి,ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** అనారోగ్యంతో బాధపడుతున్న రేవల్లి మండలం నాగాపూర్ గ్రామానికి చెందిన బాలస్వామి చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ.2.50లక్షల విలువైన ఎల్‌ఓసీ ని హైదరాబాద్ మంత్రుల నివాస సముదాయంలో లబ్దిదారులకు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అంజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సేనాపతి, ఎంపీటీసీ శ్రీశైలం లు ఉన్నారు.

## దళితుల జీవితాల్లో వెలుగులు

### ఆత్మగౌరవంతో ఉన్నతంగా బతుకుతున్న కుటుంబాలు

### దళితబంధు యూనిట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే ఆల

**మమబూబ్‌నగర్ ప్రతినిధి,ఏప్రిల్ 15 ప్రభాత వార్త:** తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళితబంధు పథకంతో దళితుల జీవితాల్లో వెలుగులు ప్రసరిస్తున్నాయని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. దళిత బంధు పథకంతో దళితుల జీవన వ్యవస్థలోనే పెనుమార్పులు సంభవిస్తున్నాయన్నారు. భూత్పూర్ మండల కేంద్రంలో భూత్పూర్ మండలం తాటిపర్తి గ్రామానికి చెందిన పర్వతాలుకు రూ.10 లక్షల యూనిట్‌తో కార్,నరేష్‌కు రూ.10లక్షల యూనిట్‌తో ట్రాక్టర్‌ను అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దళితబంధు యూనిట్లతో ఉన్నతంగా అభివృద్ధి చెందాలని,ఆత్మగౌరవంతో బతకాలని సీఎం కెసిఆర్ పెద్ద మనసుతో పథకం ఒక్క యూనిట్‌కు రూ.10 లక్షలు కేటా యించారన్నారు. సీఎంఆర్ ఎఫ్‌తో పేదల ఆరోగ్యానికి భరోసా ముఖ్యమంత్రి సహాయనిధి పేదల ఆరోగ్యానికి వరంలా మారిందని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. భూత్పూర్ మండలంలోని అన్నసాగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహబూబ్‌నగర్ రూరల్ మండలం ఇప్పలపల్లి గ్రామానికి చెందిన నర్సింలు రూ. 60 వేలు, సువర్ణకు రూ. 27,500లు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేశారు. కెఎంఆర్ గార్డెన్స్‌లో భూత్పూర్ మున్సిపల్, మండలానికి చెందిన ఆరుగురు బాధితులకు రూ. 3,02,000ల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు లబ్దిదారులకు పంపిణీ చేశారు. అదేవిధంగా భూత్పూర్ మండలానికి చెందిన 6 మంది లబ్దిదారులకు ఎస్సీ కార్పోరేషన్ ద్వారా వచ్చిన చెక్కులు ఒక్కొక్కరికి రూ. 50 వేల చొప్పున 3 లక్షల చెక్కులను లబ్దిదారులకు అందజేశారు.

**రంజాన్ కానుకల పంపిణీ:** భూత్పూర్ మున్సిపల్, మండలానికి చెందిన మైనార్టీలకు రంజాన్ పండగ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం మైనార్టీ సోదర, సోదరీమణులకు అందిస్తున్న రంజాన్ తోఫాలను ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఎంపిపి కదిరి శేఖర్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ బసవరాజ్‌గౌడ్, మత్స్య సహకార సంఘం నాయకుడు మానెమోని సత్యనారాయణ పాల్గొన్నారు.


దళితబంధు యూనిట్ కింద ట్రాక్టర్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యేఆల


కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులతో ఎమ్మెల్యే ఆల

## యాసంగి ధాన్యం కొనుగోలుకు పకడ్బందీగా చర్యలు చేపట్టాలి

● వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**వనపర్తి ప్రతినిధి,ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** యాసంగి ధాన్యం కొనుగోలు 2022-23 సన్నద్ధత పై శనివారం జిల్లా ఐడీఓసీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యాసంగి ధాన్యం కొనుగోలుకు అవసరమైన పకడ్బందీగా చర్యలు చేపట్టాలని ఎక్కడ కూడా ఎలాంటి లోటుపాట్లు జరగకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అన్నారు. యాసంగిలో మొత్తం కొనుగోలు అంచనా 4 లక్షల టన్నులు, ఎ గ్రేడ్ రూ.2060, సాధారణ రూ.2040 గా నిర్దేశించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 244 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రణాళిక ప్రకారంగా ధాన్యం కొనుగోలు చేయాలని అన్నారు. జిల్లాలో ఏప్రిల్ 3వ వారం నుంచి వరి కోతలు ప్రారంభమవుతాయని, యాసంగి సీజన్‌లో ధాన్యం కొనుగోలు రూ.1కోటి గన్ని బ్యాగులు అవసరమవుతాయని, ప్రస్తుతం 40లక్షల గన్నీ బ్యాగులు అందుబాటులో ఉన్నాయని అన్నారు. టార్పాలిన్లు, వేయింగ్ మిషన్ లు, గన్ని బ్యాగులు, త్రాగునీరు రవాణా సదుపాయం మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని,అదే విధంగా ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతులకు తప్పనిసరిగా రశీదు ఇవ్వాలని, హమాలీల కొరత లేకుండా చూడాలని కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈసమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డీఎస్ఓ సుదర్శన్, డీఎంకొండలరావు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

## ఘనంగా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ జన్మదిన వేడుకలు

**కల్వకుర్తి, ఏప్రిల్15, ప్రభాతవార్త:** 25 వసంతాలుగా వార్త దినపత్రికలో పనిచేస్తూ అవినీతిని రూపుమాపేందుకు ఎన్నో కథనాలను అందిస్తూ ప్రజల్లో చైతన్యాన్ని కల్పించి మృదుస్వభావిగా, ఆపద వస్తే నేనున్నానని భరోసా కల్పిస్తూ మంచి మనస్సుతో ముందడుగు వేసి అందరి మన్ననలు పొందుతూ ఆర్య వైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులుగా కొనసాగుతున్న నాగర్‌కర్నూల్ జిల్లా ప్రభాతవార్త స్టాఫ్ రిపోర్టర్ బచ్చు రామకృష్ణ జన్మదిన వేడుకలను శనివారం కల్వకుర్తి, వెల్దండ మండల కేంద్రాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాత్రికేయులు, స్నేహితులు, ఆర్యవైశ్య బంధువులు శాలువాలతో సన్మానించి కేక్‌ను కట్ చేయించి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలుపడంతో పాటు చిరుకానుకలను అందించి జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. కల్వకుర్తి పట్టణంలోని వాసవీ మాత ఆలయంలో ఆర్యవైశ్య బంధు మిత్రులతో కలిసి వాసవీ మాతను దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు బచ్చు రామకృష్ణ పేరిట అర్చన కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారి అశీస్సులు అందించారు. అదే విధంగా ఆర్య వైశ్య బంధుమిత్రులు సన్మానించి మెమోంటోను బహుకరించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జీఎస్ఆర్ కార్యాలయంలో మాజీ సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, బృంగి ఆనంద్ కుమార్,బీఆర్ఎస్ పార్టీ వెల్దండ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నంభూపతిరెడ్డి ఆధ్వర్యంలో బచ్చు రామకృష్ణ జన్మదిన వేడుకలను నిర్వహించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ చిన్నతనం నుంచే ఎన్నో ఒడిదుడుకులనుఎదుర్కొని జీవితాన్ని సన్మార్గంలో నడిపించేందుకు జీవిత లక్ష్యాన్ని ఎంచుకొని నేడు ఎంతో మందికి ఆదర్శప్రాయులుగా నిలిచారని వారు కొనియాడారు. నేను అనుభవించిన ఇబ్బందులు, కష్టాలను నాతోటి వారు పడవద్దని ఆపద ఉందని ఎవ్వరు ఆశ్రయించిన వారికి సహాయం చేసే మంచి గుణం కలిగిన వ్యక్తి అని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బచ్చు రామకృష్ణ మాట్లాడుతూ ప్రత్యక్షంగా, పరోక్షంగా నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. నన్ను నమ్మిన వ్యక్తులకు ఏ ఒక్క రోజు కూడా అన్యాయం చేయకుండా అందరితో కలిసి వారి కష్టాల్లో పాలు పంచుకొని వారి బాగోగులు చూస్తానన్నారు. ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఘనంగా కన్యకాపరమేశ్వరి ఆలయంలో, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, కల్వకుర్తి ఆర్యవైశ్య, లయన్స్‌క్లబ్‌ల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించడం గర్వకారణమని, నాపై నమ్మకం ఉంచి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా కొనసాగిస్తున్నందుకు వారి నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా ఆర్యవైశ్య అభివృద్ధి కోసం కృషి చేస్తానని, నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాలకు ఎల్లప్పుడు అండగా ఉంటానన్నారు. పెద్ద ఎత్తున జన్మదిన సంబరాలు నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజును కలిసి అచ్చంపేట నియోజకవర్గంలో పేద ఆర్యవైశ్యుల కోసం పక్కా గృహాలు మంజూరు చేయాలని కోరానని, అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కలిమిచెర్ల రమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరి గంప శ్రీనివాస్,అదనపు కార్యదర్శి చిగుళ్ళపల్లి శ్రీధర్, పీఆర్ఓ మిర్యాల రాజయ్య, రాజకీయ కమిటీ చైర్మన్ వాస శేఖర్, వెల్దండ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు,సంఘం సభ్యులు వీరబొమ్ము వేణు, జూలూరి బాలస్వామి, శ్రీనివాస్,సందీప్, సంతోష్, రాజేష్, జీఎస్ఆర్ కార్యాలయం వద్ద ఏజాస్, షాన్‌వాజ్‌ఖాన్, గోరటి శ్రీనివాసులు, పసుల శ్రీధర్‌రెడ్డి, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, శ్రీశైలం, వెల్దండ మండల మైనార్టీ టీఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ సమీర్ అహ్మెద్ షేక్, బీసీ సబ్‌ప్లాన్ రాజేందర్, బీజేపీ నాయకులు మొగిలి దుర్గప్రసాద్, కల్వకుర్తి వార్త బృందం జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.


జీఎస్ఆర్ కార్యాలయంలో బచ్చు రామకృష్ణ జన్మదిన వేడుకలు


జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బచ్చు రామకృష్ణ జన్మదిన వేడుకలు

## పోలీసు ఉద్యోగం ఎంతో బాధ్యతాయుతమైనది

● నారాయణపేట అదనపు ఎస్పీ కె. నాగేంద్రుడు


వీక్లీ పరేడ్ నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది

**నారాయణపేట ప్రతినిధి,ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో శనివారం ఆర్మ్‌డు రిజర్వ్ పోలీసులు, నారాయణపేట సర్కిల్ స్టాఫ్ జిల్లాలోని పోలీసులకు సర్కిల్ కార్యాలయంలో వీక్లీ పరేడ్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌కు అడిషనల్ ఎస్పీ (డిఎఆర్)కె. నాగేంద్రుడు హాజరై సిబ్బంది చేసిన పరేడ్‌ను, ఫుట్‌డ్రిల్, వెపన్ డ్రిల్ ప్రదర్శనను పరిశీలించి పరేడ్‌పై ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సూచనలు ఇచ్చారు. ప్రతి ఒక్కరి యూనిఫాం నీట్ టర్న్ అవుట్ కలిగి ఉండాలని, అలాగే పోలీసులు విధులు నిర్వర్తించే సమయంలో మంచి క్రమశిక్షణ, సమయపాలన కలిగి ఉండాలని సూచించారు. పరేడ్‌కు సంబంధించిన ఫోటోలను, డిటైల్స్‌ను టిఎస్ కాప్ ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని అధికారులకు సూచించారు. అదనపు ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ ఉద్యోగం ఎంతో బాధ్యతాయుతమైనదని మారుతున్న పరిస్థితుల క్రమంలో పోలీసులు శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజల హక్కులను కాపాడుతూనే పోలీస్ శాఖ ప్రతిష్ట, ప్రజల్లో పోలీసుల పట్ల ఉన్న గౌరవం దిగజారకుండా చూడాల్సిన బాధ్యత క్షేత్రస్థాయి సిబ్బందిపై ఉందని తెలిపారు. పోలీసులకు వీక్లీ పరేడ్ నిర్వహించడం వల్ల మంచి క్రమశిక్షణ, శారీరకంగా, మానసికంగా ధృఢంగా ఉంటారని ప్రతిరోజు తాను నిర్వహించేవిధుల గురించి మననం చేసుకోవడం జరుగుతుందన్నారు. ఈ వీక్లీ పరేడ్ కార్యక్రమంలో డిఎస్పీకె.సత్యనారాయణ, ఆర్‌లు డేవిడ్, విజయ్‌కుమార్, కృష్ణయ్యలు, ఎస్సైలు శ్రీనివాస్‌రావు,శ్రీనయ్య, ఆర్ఎస్సైలు ఇందిర, శివశంకర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కల్తీకల్లు ఘటనలో ఎక్సైజ్ శాఖ కదలిక

● దుకాణాలపై దాడులు నిర్వహించిన అధికారులు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో గతవారం రోజులుగా కల్తీకల్లు ఘటనకు సంబంధించి ఎట్టకేలకు ఎక్సైజ్ శాఖ కదిలింది. ప్రభుత్వం కల్తీకల్లు విషయంలో సీరియస్‌గా వ్యవహరిస్తున్నది. ఈ క్రమంలో జిల్లాలో కల్తీకల్లు తాగి ఇద్దరు మృతి చెందడంపై పూర్తిస్థాయిలో విచాణకు సర్కార్ ఆదేశాలు జారీ చేసింది. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా పలు కల్లు డిపోలపై అధికారులు దాడులు నిర్వహించారు. 150కి పైగా శాంపిల్ సేకరించి ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించారు కల్తీ కల్లు విషయంలోసర్కారుకఠినంగావ్యవహరిస్తూ చర్యలు తీసుకుంటున్నది.

## ప్రపంచ స్థాయికి తెలంగాణ ఖ్యాతి

● దేశంలోనే అతిభారీ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించుకోవడం సంతోషదాయకం: జడ్పీవైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** దేశంలోని అతి భారీ 125 అడుగుల అంబేద్కర్ విగ్రహన్ని ఆవిష్కరించుకోవడం సంతోషంగా ఉందని జడ్పీవైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య అన్నారు. విగ్రహ ఏర్పాటు చేసి హైదరాబాద్ తెలంగాణ ఖ్యాతిని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన సీఎం కెసిఆర్ కృతజ్ఞతలు తెలిపారు.శనివారం జడ్చర్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తావద్ద టిఆర్ఎస్ నాయకులతో పాటు, ఫిదాకుల సంఘాల నాయకులతో కలిసి సీఎం కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. దళితుల అభివృద్ధికి తెలంగాణలో చేస్తున్న కృషి దేశంలో ఎక్కడా లేదన్నారు. దళితబంధు పథకందేశానికి ఆదర్శంగాఉందన్నారు.అంబేద్కర్ విగ్రహం హైదరాబాద్‌కు ఐకాన్‌గా,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా చైతన్య దీపికగా ఉందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ మన్నెం గోవర్ధన్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు కొంగల్ జంగయ్య, నాయకులు పరమటయ్య, టైగర్ జంగయ్య, నాగరాజు, కౌన్సిలర్లు, చైతన్య చౌహాన్, ఆలూరు శశికిరణ్ పాల్గొన్నారు.



## కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు ఉంటుంది

ముఖ్యమంత్రి కెసిఆర్‌ను మరోసారి గెలిపించుకోవాలి : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**మిడ్జిల్,ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఎంపిపి బరిగల సుదర్శన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సందర్భంగా మండల కేంద్రంలోభారీ ర్యాలీ నిర్వహించారు. ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ ఏర్పడిన తర్వాత దేశంలోనే మొట్టమొదటి బీఫామ్ అందుకున్న సుదర్శన్ అభినందించారు.టిఆర్ఎస్ పార్టీలో పనిచేసే ప్రతి కార్యకర్తలకు ఎల్లవేళలా నేనుంటానని వారికి తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. రాబోయే ఎన్నికలలో ముఖ్యమంత్రి కెసిఆర్‌ను మరోసారి గెలిపించుకోవాలన్నారు. దేశ అభివృద్ధికి, రాష్ట్ర అభివృద్ధికి ఎంతో మేలు చేకూరుస్తుందని తెలిపారు.ఎంపిపి సుదర్శన్ గెలుపు పట్ల సంతోషాన్ని తెలుపుతూ మిడ్జిల్ మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ ఛైర్మన్ యాదయ్య, నాటక అకాడమి ఛైర్మన్ భాగ్య శివకుమార్, జడ్పీటిసి శశిరేఖ బాలు,బాదేపల్లి మార్కెట్ ఛైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాండుయాదవ్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు జంగారెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి,జిల్లా నాయకులు బాల్‌రెడ్డి, బాలు, ఎల్లయ్యయాదవ్, యూత్‌వింగ్ అధ్యక్షుడు పట్నం బంగారు టిఆర్ఎస్‌వి మండల అధ్యక్షుడు నవీన్ ఆచారి, సోషల్ మీడియా మంద భీమారాజు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 18న ఆర్ఐ స్టోర్‌కి సంబంధించిన పాత వస్తువులు వేలంపాట

**గద్వాల ప్రతినిధి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని పోలీస్‌శాఖ ఆర్ఐ స్టోర్‌కు సంబంధించిన పాత వస్తువులకు ఈనెల 18వ తేదీన వేలం పాట నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ కె.సృజన తెలిపారు. ఈ వేల పాటలోని వస్తువులు, షామియానాలు, రెడ్‌కార్పెట్స్, సైడ్‌వాల్స్, రైన్‌కోట్స్,వెబ్ ఆర్టికల్స్, హ్యాండక్ కఫ్స్, డ్రాగన్ లైట్స్, పాలి కార్బోనెట్ లాటిస్, పాలి కార్బోనెట్ స్టోన్ గార్డ్స్, ఐరన్ స్క్రాబ్స్ ఇతర వస్తువులను అమ్మడానికి బహిరంగ వేలం ఈనెల 18న మంగళవారం ఉదయం 10 గం.లకు గద్వాల పట్టణంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ (పిజెపి క్యాంప్)లో జరుగుతుంది. ఆసక్తి గల బిడ్డర్స్ తమ ఆధార్ కార్డుతో బహిరంగ వేలంలో పాల్గొనాలని కోరారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేత



**కొత్తకోట,ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అప్పరాల గ్రామానికి చెందిన రాములు కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.3 లక్షల చెక్కును శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్నారని,గతంలో కరోనా సమయంలో కూడా వీటిని ఆపలేదని అన్నారు. ముఖ్యమంత్రి ఒక వైపు అభివృద్ధి, సంక్షేమ పథకాలను జోడెద్దుల బండిలా ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## నది బయోటెక్ ఉద్యోగులు మరోసారి ధర్నా



ధర్నా చేస్తున్న ఉద్యోగులు, కార్మికులతో మాట్లాడుతున్న కంపెనీ యాజమాన్యం

**మానవపాడు,ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** 10 నెలలుగా పస్తులు ఉంటూ కుటుంబాలు రోడ్డున పడ్డ నది బయోటెక్ కంపెనీ యాజమాన్యం మాత్రం పట్టించుకోవడం లేదని అందులో పని చేస్తున్న కార్మికులు, ఉద్యోగులు కంపెనీ ముందు ధర్నా చేపట్టారు. జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండల పరిధిలోని కల్కుంట్ల గ్రామంలో గత 10 సంవత్సరాల నుండి నది బయోటెక్ కంపెనీ కొనసాగుతుంది. ఏడాది నుండి కంపెనీ రన్ కాకపోవడంతో అందులో పని చేస్తున్న ఉద్యోగులకు, కార్మికులకు జీతాలు చెల్లించడం లేదు. దీంతో కంపెనీ ముందు ఉద్యోగులు, కార్మికులు భారీ ధర్నా నిర్వహించారు. తమకు న్యాయం జరిగే వరకు ఇక్కడి నుండి కదిలేది లేదని బీష్మించి కూర్చున్నారు. దీంతో స్పందించిన కంపెనీ యాజమాన్యం మురళీకృష్ణ, కృష్ణకాంత్ జూన్ 15వరకు గడువు ఇవ్వాలని కోరారు. మే 15లోపు కొన్ని నెలల జీతం అందిస్తామని, మిగతా జీతం డబ్బులు జూన్ 15లోపు అందించి కంపెనీ రీఓపెన్‌చేస్తామని హామీ ఇవ్వడంతో ఉద్యోగులు, కార్మికులు ధర్నా విరమించుకున్నారు.

## ఊక చెట్టు వాగుపై వంతెన నిర్మాణంతో ప్రజల కల నెరవేత..



బ్రిడ్జి నిర్మాణం పనులు పరిశీలిస్తున్న ఎంపీపీ గుంత మౌనిక, ఏఈ షబ్బీర్

**కొత్తకోట,ఏప్రిల్15 ప్రభాతవార్త:** వంతెన నిర్మాణం ఆవశ్యకత ఎంతో ఉందని ఎన్నో ప్రాయాసాలు పడి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పట్టువదలని విక్రమార్కుడిలా వంతెన నిర్మాణం రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా నూతన సాంకేతికత (హైడ్రాలిక్ సిస్టం) తో నిర్మాణం పనులు ప్రారంభిం చారు. పాత జంగమాయిపల్లి, కనిమెట్ట గ్రామాల మధ్య నిర్మిస్తున్న వంతెన అక్కడ ప్రజలు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి కృతజ్ఞతులై ఉంటారని బ్రిడ్జి నిర్మాణ పనులను శనివారం ఎంపీపీ గుంత మౌనిక, ఏఈ షబ్బీర్‌లు పర్యవేక్షించారు. కొత్త టెక్నాలజీతో నూతన వంతెన చేపట్టడం చిరకాల కల ప్రత్యక్షమవుతుందని వారుహర్షం వ్యక్తం చేశారు.బ్రిడ్జిని పరిశీలించిన వారిలో మాజీ వైస్ ఎంపీపీ గుంత మల్లేష్,గాదం పరమేష్, సురేష్ యాదవ్, కొండన్న, గోపాల్ రెడ్డి, రాము,సుధాకర్‌రెడ్డి, విష్ణు,తదితరులు పాల్గొన్నారు.

## 28 నుండి పూర్తిస్థాయిలో సమ్మె చేపడతాం!

**ఎంపిఓకు సమ్మెనోటీసు ఇచ్చిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులు**



సమ్మె నోటీస్ అందజేస్తున్న దృశ్యం

**ఇటిక్యాల,ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో గత నాలుగు సంవత్సరాలుగా గ్రామాలలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా పని చేస్తున్న ప్రభుత్వం తమను రెగ్యులరైజేషన్ చేయడంలేదని ఈనెల 20వ తేదీ లోగా ప్రభుత్వం స్పందించాలని లేని పక్షంలో 28 నుండి పూర్తి స్థాయిలో రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేపడతామని శనివారం రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేపడతామని శనివారం మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఎంపిఓ భాస్కర్ యాదవ్‌కు సమ్మె నోటీస్ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధుల ద్వారా చేస్తున్న అభివృద్ధి పనులు, అదే విధంగా పల్లె ప్రగతి, ఇంటి పన్నుల వసూలు, గ్రామ అభివృద్ధి కోసం అన్ని తామై చేస్తున్న నాలుగేళ్ల అవుతున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను తెలంగాణ ప్రభుత్వం రెగ్యులరైజేషనన చేయడం లేదని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 20వ తేదీలోగా ప్రభుత్వం స్పందించకపోతే 28వ తేదీ నుండి పూర్తి స్థాయిలో రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెకు దిగుతామని వారు హెచ్చరించారు. మండలంలో 29 గ్రామ పంచాయతీలకు గాను 19 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా పని చేస్తున్నారు. సమ్మె నోటీస్ ఇచ్చిన వారిలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నాగరాజు, రాజేష్, ప్రతాప్, నరేష్, హిమబిందు, మధు, రాజు, శ్రావణ్ తదితరులు ఉన్నారు.

## గ్రంథాలయానికి జెట్టి నరసింహ్మారెడ్డి విరాళం

**దేవరకద్ర,ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం వెంకటాయపల్లి గ్రామ గ్రంథాలయానికి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి నరసింహ్మారెడ్డి విరాళాన్ని అందజేశారు. గ్రామస్థుల కోరిక మేరకు ఆయన రూ.5వేల విరాళాన్ని అందజేశారు. దీంతో జెట్టి నరసింహ్మారెడ్డిని వెంకటాయపల్లి గ్రామస్థులు అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడి జన్మదినోత్సవం

**వెల్దండ, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ జన్మదిన వేడుకలను వెల్దండ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ విద్యాకమిటీ చైర్మన్ మిడిదొడ్డి శ్యాంసుందర్, ఎంపీపీ విజయ జైపాల్‌నాయక్, మాజీ ఎంపీపీజయప్రకాష్, బీఆర్ఎస్‌నాయకులు సంజీవ్ కుమార్‌యాదవ్‌తో పాటు జర్నలిస్టుల సంఘం, ముదిరాజ్ సం ఘం, రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం బ్రహ్మగారి దేవాలయంలో బచ్చు రామకృష్ణ ప్రత్యేక పూజాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు బచ్చు రామకృష్ణ పేరిట పూజా, అర్చన కార్యక్రమాలు నిర్వహించి దీవెనలను అందించారు. వాసవీ క్లబ్, మండల ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలువురు నాయకులు గజమాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి...ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో మెలుగాలని కోరుతూ భవిష్యత్తులో మరెన్నో పదవులను చేపట్టాలని అకాంక్షించారు. కార్యక్రమంలో ఉప్పు ఆంజనేయులు, మిర్యాల రాజాయ్య, స్కైలాబ్, సజ్యానాయక్,నారాయణనాయక్, చెర్కరాజశేఖర్,పెద్ది రామకృష్ణ, నర్సింహ్మ ముదిరాజ్, జంగిలి నిరంజన్, రవినాయక్, కాదూరాం, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, క్యాసారపు వెంకటయ్య, వెంకటేష్, గజిని శ్రీను, ఆనంద్, క్యాసారపు రాజు, సమీర్ అహ్మెద్ షేక్, తదితరులు ఉన్నారు.



గజమాలతో సన్మానిస్తున్న జర్నలిస్టు సభ్యులు



బచ్చు రామకృష్ణను సన్మానిస్తున్న సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, పలువురు నాయకులు

# దేవరకద్రలో ఘనంగా వాసవిమాత పల్లకిసేవ



**దేవరకద్ర, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** దేవరకద్రలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం రాత్రి అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతి శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారికి అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని పల్లకిలో తీసుకొని దేవస్థానం చుట్టూ ప్రదిక్షణలు నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు,భక్తులు హరినామశ్చరణల మద్య ఈ సేవ ముందుకు కదిలింది. అనంతరం అమ్మ వారి సన్నిధిలో అర్చకుడు హరిశంకరశర్మ అధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు తదతర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవిమాత అమ్మవారు అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆర్య వైశ్య సంఘం అధ్వర్యంలో భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు.

**ఘనంగా కుంకుమార్చన:** దేవస్థానంలో శ్రీచక్రాలతో అమ్మవారికి కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అలితా సహస్రనామ పారాయణం కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. మహామంగళహారతి, ప్రసాద వితరణతదితర కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# ఉదారతను చాటుకున్న ఎంపీపీ మేఘారెడ్డి



గుడిసె దగ్ధమైపోతున్న దృశ్యం (ఫైల్)



తక్షణ సహాయంగా రూ.10వేల ఆర్థిక సాయం చేస్తున్న ఎంపీపీ మేఘారెడ్డి(ఫైల్)



మాల వెంకటస్వామికి రేకులు అందజేస్తున్న దృశ్యం

**పెద్దమందడి,ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** మండల పరిధిలోని చిన్నమందడి గ్రామంలో విషాదం నెలకొన్నది. మాల పాపన్న కుమారుడు, మాల వెంకటస్వామి నివాసం ఉంటున్న పూరి గుడిసె షార్ట్ సర్క్యూట్ వల్ల ఇంట్లో ఎవరులేని సమయంలో మంటలు రగులుకొనిపూర్తిగా కాలీ దగ్ధమైపోయింది. ఇల్లు పూర్తిగా బూడిద కావడంతో మాల వెంకటస్వామి కుటుంబ పరిస్థితి కట్టుబట్టలతో దీన స్థితిలో ఉన్న విషయాన్ని గ్రామ యువకులు ఎంపీపీ మేగారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎంపీపీ మేఘారెడ్డి తక్షణ సహాయంగా కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అలాగే ఇంటి నిర్మాణం కోసం రేకు పైపులు ఇప్పిస్తానని హామీఇవ్వడం జరిగింది.ఈమేరకు శనివారం ఎంపీపీ మేఘారెడ్డి మాల వెంకటస్వామికి రేకులు ఇప్పించారు. దీంతో మాల వెంకటస్వామి కుటుంబ సభ్యులు ఎంపీపీ మేఘారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# పౌష్టికాహారంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

**కల్వకుర్తి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** కల్వకుర్తి మున్సిపాలిటిలోని 7వ వార్డు సుభాష్‌నగర్‌లో ఉన్న అంగన్‌వాడీ పాఠశాలలో శనివారం జన ఆరోగ్య సమితి సమావేవం నిర్వహించారు. ఈ సమావేశానికి కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హజరై మాట్లాడుతూ గర్భిణీలకు మరియు చిన్న పిల్లలకు పౌష్టికాహారం సరైన పద్ధతిలో తీసుకోకపోవడం వల్ల జరిగే లోపాలు, సరైన సమయంలో నేలవారి ఇంజక్షన్ విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఎక్కువగా ఆకుకూరలు తీసుకోవాలని కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు వివరించారు. గర్భిణీలకు గుడ్లు, పౌష్టికాహారం అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ సుష్మ, ఎంపీహెచ్‌ఎఫ్ ప్రేమలత, వెంకట్రాములు, వజ్రమణి, రామేశ్వరమ్మ, హసీనాబేగం, జ్యోతి, సఫియాబేగం, సుజానమ్మ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రావుల చెన్నకేశవులు, గర్భిణీలు, కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న గోరటి శ్రీనివాసులు

# అవార్డులు పంచాయతీలకు..అప్పులు సర్పంచ్‌లకు..!

**● జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు వీరారెడ్డి**

**మక్తల్,ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** రాష్ట్రానికి వచ్చిన అన్ని రకాల అవార్డులు రావడానికి ప్రధాన కారణమైన మేము ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నామని, రానున్న ఎనిమిది రోజుల్లో మా బిల్లులు మాకు రాకపోతే తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు వీరారెడ్డి తెలిపారు. రాష్ట్రానికి అవార్డులు, సర్పంచ్‌లకు అప్పులు అన్నట్టుగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని అధ్యక్షులు వాపోయారు. రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచ్‌లు అప్పులు రోజు రోజుకు పెను భారంగా మారుతున్నాయని నారాయణపేట జిల్లాలో కొంత మంది సర్పంచ్‌లు ముంబై, మహారాష్ట్రలకు వలస వెళ్తున్నారని గ్రామాలలో ఉండి చేసేదేమిలేక అప్పులు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని అన్నారు.ముఖ్యంగా పనులు చేయడానికి అధికారుల ఒత్తిడి తట్టుకోలేకపోతున్నామని పని చేయాలంటే లక్షల రూపాయలు వడ్డీలకు తెచ్చి పనులు చేయించడం జరిగిందని వాటిని తీర్చలేక నానా ఇబ్బందులకు గురవుతున్నామని తక్షణమే నిధులు విడుదల చేయాలని ప్రకటిస్తూ మూకుమ్మడిగా పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సుబాష్ పాల్గొన్నారు.



# బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న ప్రజా ప్రతినిధులు

**ధరూర్,ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** మండల పరిధిలోని నీలహల్లి, కెటిదొడ్డి మండలం పాతపాలెం వాగు దగ్గర నూతన బ్రిడ్జి నిర్మాణం రూ. 3కోట్ల వ్యయంతో నిర్మించబోయే పనులకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఎమ్మెల్యేకు అధికారులు, గ్రామ సర్పంచ్ శాలువాకప్పి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల వాగు దగ్గర బ్రిడ్జి నిర్మాణం సాధ్యం కాలేదని గతంలో వర్షాలవల్ల ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనేవారని, ఈ ఊరు నుండి ఇతర ప్రాంతాలకు వెళ్లే వారికి రైతులకు పొలాల పనికి వెళ్లే వారికి వర్షాకాలంలో వాగునుండి రాకపోకలు లేక ఇబ్బందులు ఎదుర్కొనేవారన్నారు. రైతులు గ్రామస్తులు విషయం నా దృష్టికి తీసుకురావడం జరిగిందని బ్రిడ్జి ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందన్నారు. ఈ విషయం సీఎంకు కెసిఆర్‌కు తెలియజేయడంతో వెంటనే స్థానికంగా కెసిఆర్ సంబంధిత అధికారుల ద్వారా నిధులు కేటాయించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంపిపిలు నజీమున్నిసాబేగం, మనోరమ, జడ్పీటిసిలు పద్మ వెంకటేశ్వర్‌రెడ్డి, రాజశేఖర్, వైస్ ఎంపిపిలు సుదర్శన్‌రెడ్డి, రామకృష్ణనాయుడు, రైతుబంధు సమితి అధ్యక్షుడు హనుమంతు,కెటిదొడ్డి మండల పార్టీఅధ్యక్షుడు ఉరుకుందు, కెటిదొడ్డి మండల సర్పంచ్‌లు సంఘ అధ్యక్షుడు ఆంజనేయులు, సర్పంచ్ సూర్యప్రకాష్, బిఆర్ఎస్‌పార్టీ నాయకులు రమేష్‌నాయుడు, చక్రధర్‌రావు, వెంకన్న గౌడ్, సత్యరెడ్డి, నవీన్‌రెడ్డి,రాజేష్, శేఖర్,యుగందర్‌గౌడ్, కృష్ణ, శేఖర, ఆంజనేయులు, జానా, శేఖర్‌రెడ్డి, అధికారులు నాయకులు, కార్యకర్తలు యూత్ సభ్యులు పాల్గొన్నారు.



## ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ ఫోర్జరీ?!

**నారాయణపేట ప్రతినిధి,ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా మక్తల్ మండలంలో రోజు రోజుకు ప్రభుత్వ, ప్రైవేట్ భూములు అని తేడా లేకుండా మాఫియా ఏర్పడి ఒకరి భూములు ఒకరికి చేస్తూ కుటుంబానికి సమాచారం లేకుండానే భూములు మారిపోతున్న వైనం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే ఓగ్రామ సర్పంచ్ భర్త ఏకంగా ఆ గ్రామంలో మొత్తం ఆరుగురు ఉన్న కుటుంబంలో కుటుంబ పెద్ద పట్టాదారుడు చనిపోవదంతో ఇదే అదునుగా భావించి తనకు చెందిన భూమిని ఆ కుటుంబంలోని కొందరికి చేయించి ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లను ఫోర్జరీ చేశారని తెలిసింది.

**తహసిల్దార్ వివరణ:** మండల పరిధిలోని ఓ గ్రామానికి చెందిన భూమి విషయంలో మీసేవ ద్వారా ధరణిలో భూమి వివరాలు నమోదు చేసి ఆన్‌లైన్‌లో తన దగ్గరకు తీసుకురావడం జరిగిందని అది హడావుడిలో భూమి ఎక్కించడం జరిగిందని వెంటనే రెండు రోజుల తర్వాత వెరిఫికేషన్ చేయగా ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కోర్సు చేశారని తేలింది.వెంటనే మక్తల్ పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది.పోలీసులు ఆదేశాలు వచ్చిన తర్వాత పూర్తి వివ రాలు వెల్లడిస్తాం.చీటింగ్‌కేసునమోదుచేసిపైఅధికారులకు తెలియజేస్తామని అన్నారు.

## ఒకే రోజు రెండు పరీక్షలు రాసేదెట్ల..!

**వీపనగండ్ల,ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** ఈనెల 16వ తేదీన తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్స్ అడ్మిషన్ టెస్ట్ ఉదయం 10గంటల నుండి 12గంటల వరకు పరీక్ష ఉంది. అదే రోజు టీఎస్ డబ్ల్యూఆర్, టీటీడబ్ల్యూఆర్ మిగిలిపోయిన సీట్ల కోసం పరీక్షుంది. ఒకే తేదీన రెండు పరీక్షలు ఉండడం వలన విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఒకే రోజు రెండు పరీక్షలు నిర్వహించడం వలన ఒక పరీక్ష అవకాశాన్ని కోల్పోతారని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు. కావున ఒక పరీక్షను వాయిదా వేసి తరువాత నిర్వహించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుకున్నారు.

## ముస్లింలకు ఇఫ్తార్ విందు



**ఇటిక్యాల,ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** దివంగత నేత సీనియర్ నాయకుడు, మాజీ జడ్పీటిసి ఖఘునాద రెడ్డి స్మారకార్థం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందును ఎంపిపి స్నేహ శ్రీధర్‌రెడ్డి, సర్పంచ్ రవిందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని శనివారం సాయంత్రం మండల పరిధిలోని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. కార్యక్రానికి పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు తరలివచ్చి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. కార్యక్రమంలో అధికార పార్టీనాయకులు, ఉమ్మడి జిల్లా మాజీజడ్పీ చైర్మన్ బండారిభాస్కర్, జడ్పీటిసి హనుమంత్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ రంగారెడ్డి, అలంపూర్ మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ రామ్ దేవ్‌రెడ్డి, కిశోర్, తేజ పాల్గొన్నారు.

## సీనియర్ నాయకులు గోపాల్‌రెడ్డిని పరామర్శించిన జాతీయ ఉపాధ్యక్షురాలు



**ధరూర్,ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గార్లపాడు గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు ఎంపిటిసి రాఘవేంద్రరెడ్డి వారి తండ్రి గోపా ల్‌రెడ్డికి బైపాస్ సర్జరీ అయినందున గార్లపాడు గ్రామంలో వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికెఅరుణ పరామర్శించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గడ్డం క్రిష్ణారెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు మీర్జాపురం రామచంద్రారెడ్డి, నర్సన్‌దొడ్డి క్రిష్ణరెడ్డి, మండలఅధ్యక్షుడు రాజేష్‌అయ్య,జమ్మిచెడ్ ఆనంద్,హన్మంతురెడ్డి, హన్మంతరాయ,ఉప్పేరు అంజి,లక్ష్మిరెడ్డి,రంగారెడ్డి, మహానందిరెడ్డి, తిప్పన్న, గ్రామ స్తులు పాల్గొన్నారు.

## నేడు గురుకులలో మిగిలిన సీట్లకు ప్రవేశ పరీక్ష

**ఇటిక్యాల,ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలో 6,7,8,9 తరగతులలో మిగిలిన సీట్లకోసం 16వతేదీ ఆదివారం ప్రవేశపరీక్ష నిర్వహిస్తున్నట్లు ఇటిక్యాల మండల గురుకుల ప్రిన్సిపల్ తిరుపతయ్య తెలిపారు. మండల పరిషత్ కేంద్రంలో ఏడవ తరగతిలో 444 మంది విద్యార్థులు, 9వతరగతివిద్యార్థులు 182 మంది మొత్తం 626 మంది పరీక్షకు హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. పరీక్ష ఉదయం 11 గం.ల నుండి 1 గం.లవరకు నిర్వహిస్తున్నట్లు హాల్ టికెట్లలో ఏవైనా తప్పులు దొర్లితే వాటికి సంబంధించిన ధృవపత్రాలు వెంట తెచ్చుకోవాలని అదేవిధంగా విద్యార్థులుహాల్ టికెట్‌తో పాటుబాల్‌పెన్ను,మాస్కు వాటర్ బాటిల్, పెన్నులు తెచ్చుకవాలని పరీక్ష రాసే విద్యార్థులు ఉదయం 9.30 గం.ల వరకు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని ప్రిన్సిపల్ తిరుపతయ్య విద్యార్థులను కోరారు.

## మిడ్జిల్ ఎంపిపిగా సుదర్శన్ ఏకగ్రీవ ఎన్నిక

**మిడ్జిల్,ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** మిడ్జిల్ మండల పరిషత్ అధ్యక్షుడిగా వాడాల ఎంపిటిసి సభ్యులు సుదర్శన్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల పరషత్ కార్యాలయంలో శనివారం ఎంపిపి ఎన్నికకు ఎన్నికల అధికారి మధుసూదన్‌గౌడ్ ఆధ్వర్యంలో మండల పరిషత్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.అందులో ఆరుగురు ఎంపిటిసి సభ్యులు సమావేశానికి హాజరయ్యారు. ఎంపిపి స్థానం ఎస్సీ రిజర్వు కాగా అందులో వాడాల ఎంపిటిసి సుదర్శన్ వేముల ఎంపిటిసి యశోద పాండు యాదవ్ ప్రతిపాదించగా కొత్తపల్లి ఎంపిటిసి శంకరయ్య బలపరిచింది. బరిగల సుదర్శన్‌కు పోటీ ఎవరు లేనందున వాడాల ఎంపిటిసి సుదర్శన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకుని ఆమోదించడం జరిగింది. అనంతరం ఎన్నికల అధికారి మిడ్జిల్ ఎంపిపిగా నియామక పత్రాన్ని అందజేసి ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో జడ్పీటిసి శశిరేఖాబాలు, ఎంపిడిఓ సాయిలక్ష్మి, పీఎసిఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్‌రూం ఇళ్ల కేటాయింపులో ఎమ్మెల్యే చేతుల మీదుగా మొదటి లక్కిడిప్ రాలేదని ఎవరు అధైర్యపడవద్దు



**గద్వాల ప్రతినిధి,ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి చేతుల మీదుగా మొదట లక్కిడిప్ 35వ నంబర్ హరికృష్ణ రెండు పడకల గదిని కేటాయిం చడం జరిగింది. ఇందులో పాల్గొన్న వ్యక్తులు కూడా ఎవరు అధైర్యపడవద్దని రాలేదని నిరుత్సాహ పడవద్దని అందరికి త్వరలోపూర్తి స్తాయిలో అందజేస్తామన్నారు. జిల్లా కలెక్టర్ మాటా డుతూ రెండు పడకల గదుల కోసం తప్పుడు మార్గంలో కేటాయించినట్లు మా దృష్టికి వస్తే వారికి రద్దు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# బడుగు, బలహీన వర్గాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

**• గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి**

**మల్దకల్,ఏప్రిల్15 ప్రభాతవార్త:** మండల పరిధిలోని మంగంపేట గ్రామంలో కమ్యూనిటీ హాల్ (ఫంక్షన్ హాల్) నిర్మాణం కొరకై ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి భూమిపూజ చేశారు.ఎమ్మెల్యేకు సర్పంచ్‌లు, నాయకులు పుష్ప గుచ్చం అందజేసి స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కెసిఆర్ బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమం కొరకు అనేకమైన పథకాలను ప్రవేశపెట్టి నేరుగా ప్రజలు లబ్దిపొందే విధంగా కృషిచేస్తున్నార న్నారు. ప్రభుత్వం ఎన్నోసంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అన్ని వర్గాల ప్రజలు లబ్ది పొందే విధంగా కృషి చేయడం జరుగుతుందని, అదే విధంగా కులాలను గౌరవిస్తూ వారికి పూర్వ వైభవం వచ్చే విధంగా ప్రతి ఒక్కరు ఆర్థికంగా అభి వృద్ధి చెందే విధంగా అహర్నిశలు ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా సీఎం కెసిఆర్‌తో ప్రత్యేకంగా నిధులు కేటాయించుకుని ప్రతి గ్రామంలోని పేద ప్రజలు వివాహ, శుభ కార్యాలు జరుపుకోవడానికి కమ్యూనిటి ఫంక్షన్ హాల్‌లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఇంటికి తెలం గాణ



ఎమ్మెల్యేకు పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలుకుతున్న ప్రజా ప్రతినిధులు

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయని, రైతుబంధు, 24 గంటల కరెంటు, రైతుభీమా, గ్రామంలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, ఇంటింటికి మంచినీళ్లు, ఆసరా పింఛన్ వంటి పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్,వ్యవసాయ మార్కెట్ యార్డుఛైర్మన్ శ్రీధర్‌గౌడ్,ఎంపిపి రాజా రెడ్డి, జడ్పీటిసి ప్రభాకర్‌రెడ్డి, వైస్ ఎంపిపి వీరన్న,సర్పంచ్ వీరాంజనేయు లు, ఎంపిటిసి గోపాల్‌రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు వెంకటన్న, కోఆప్షన్ మెంబర్ బిఆర్‌ఎస్‌పార్టీ నాయకులు తూంకృష్ణారెడ్డి, అజయ్, చంద్రశే ఖర్‌రెడ్డి, భాస్కర్, నారాయణ, ఆంజనేయులు, నరెందర్, మధునాయకి, ఆంజనేయులు, తిమ్మప్పరెడ్డి, తిమ్మరాజు,పరశురాముడు, యువనాయకులు ప్రవీణ్, మహేష్, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

# శ్రీశ్రీశ్రీ స్వయంభూ కృష్ణస్వామి ఆలయ నూతన పాలకమండలి ప్రమాణస్వీకారం



ఆలయ నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారం చేస్తున్న దృశ్యం

**మల్దకల్,ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** మల్దకల్ మండల పరిధిలోని సద్దలోనిపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ స్వయంభూ శ్రీకృష్ణ స్వామి ఆలయం నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి హాజరయ్యారు. గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘనంగ స్వాగతం పలికారు.వేద బ్రాహ్మణులు పూర్ణ కుంభంతో స్వాగతం పలకగా శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు.ముందుగా దేవాలయంలో ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులు పూజలు నిర్వహించి శ్రీ కృష్ణుని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. ఎమ్మెల్యే సమక్షంలో ఈఓ నూతన ఆలయ పాలక మండలి ఛైర్మన్, సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఎమ్మెల్యే కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో తర్వాత సీఎం కెసిఆర్ నేతృత్వంలో దేవాలయాలు అభివృద్ధి కోసం కృషి చేయడం జరుగుతుందని, దేవాలయాలు నూతన పాలకమండలి సభ్యులు దేవాలయాల అభివృద్ధికి కృషిచేయాలని సూచించారు. రూ. 30లక్షలు దేవాలయఅభివృద్ది కొరకు కేటాయించడం జరిగిందని అదేవిధంగా దేవాలయ ప్రాంగణంలో వివాహ వేడు కలు జరుపుకోవాలని ఫంక్షన్‌హాల్ కేటాయించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు చెన్నయ్య, వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ శ్రీధర్‌గౌడ్, ఎంపిపి రాజారెడ్డి, జడ్పీటిసి ప్రభాకర్‌రెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్ తిమ్మారెడ్డి, వైస్ ఎంపిపి వీరన్న, సర్పంచ్ అశోక్, ఎంపిటిసి గోపాల్‌రెడ్డి, ఆలయ కమిటి ఛైర్మన్ రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటన్న, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు,ఉపాధ్యక్షుడు ధర్మనాయుడు,కో ఆప్షన్ మెంబర్, బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు రమేష్‌నాయుడు, తూం కృష్ణారెడ్డి, అజయ్,భాస్కర్, నరెందర్,మధునాయకి,నారాయణ,ఆంజనేయులు, పరశురాముడు, రాంగోపాల్, భగీ రథ వంశీ, జగదీష్ కృష్ణ, గాంధి, వీరేష్, ఈఓ పురెందర్,నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రాణం పోయే వరకు కులవివక్షకు వ్యతిరేకంగా పోరాటం



సీపీఎం నాయకులు ఆశీర్వాదం స్థూపానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న సీపీఎం నాయకులు

**వనపర్తి టౌన్,ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** కుల వివక్షకు వ్యతిరేకంగా ప్రాణం పోయేవరకు ఆశీర్వాదం ఉద్యమాలు నిర్వహించారని సీపీఎం జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు అన్నారు. శనివారం సీపీఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, పట్టణ కార్యదర్శి డి.కురుమయ్య, సీపీఎం సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్, అడ్వకేట్ నాగేశ్వర్, సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు గంధం మదన్ లు సీపీఎం నాయకులు, న్యాయవాది ఆశీ ర్వాదం 23వ వర్ధంతిని ఆయన స్థూపం దగ్గరకి వెళ్లి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశీర్వాదం సీపీఎం నాయకులుగా, పట్టణ ఉద్యమ నిర్మాతగా ఉన్నారని, చనిపోయేదాకా ఆయన పని చేశారని, కుల వివక్షకు వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్మించారని, నేడు కేంద్ర బీజేపీ ప్రభుత్వం మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేసేందుకు కుట్రలు పన్నుతుందని, మతోన్మాదాన్ని పెంచి పోషిస్తుందని, ఈ విధానాలకు వ్యతి రేకంగా పోరాడటమే కామ్రేడ్ ఆశీర్వాదం కు ఇచ్చే నిజమైన నివాళి అని కొని యాడారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు జి.బాలరాజు, రాబర్ట్‌చ జి.బాలస్వామి,రమేష్, పరమేశ్వర చారి, నందిమల్ల రాములు, గోపాలకృష్ణ, సి.పుల్లయ్య, సాయిలీల, మద్దిలేటి, బీసన్న తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండండి





అగ్ని రాజేసుకున్నప్పుడు ఎలా ఆర్పాలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**వనపర్తి క్రైమ్,ఏప్రిల్15 ప్రభాత వార్త:** అగ్ని ప్రమాదాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండి అగ్ని ప్రమాదా లు జరగకుండా నివారించుకోవచ్చు అని జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి చంద్రశేఖర్ తెలిపారు. ఏప్రిల్ 14 నుండి 20 వరకు అగ్నిమాపక వారో త్సవాల సందర్భంగా వనపర్తి బస్టాండ్ లొ ప్రజల కు, ప్రయాణికులకు అగ్ని ప్రమాదాల నివారణపై ప్రదర్శన రూపంగా అవగా హన కల్పించారు. అగ్ని ప్రమాదాలు, గ్యాస్ సిలిండర్ ప్రమాదాలు, జరిగిన ప్పుడు ఎలాంటి జాగ్రత్త లు తీసుకోవాలో వారు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ స్టేషన్ సిబ్బంది ఎల్ఎఫ్ నరసింహారెడ్డి, డావ్ జైపాల్ రెడ్డి, ఎఫ్ఎం బాల కొండ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రీడా సామగ్రి పంపిణీ



**దేవరకద్ర,ఎప్రిల్ 15 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం గోపన్‌పల్లిలో శనివారం ప్రభుత్వ ఉన్నత పాఠ శాలకు చెందిన విధ్యార్థులకు దాత లు వాలిబాల్ క్రీడాసామగ్రిని అంద జేశారు.గ్రామానికి చెందిన యూత్ కాంగ్రేస్ నాయకులు సందయ్యగారి సురేందర్‌రెడ్డి,వినోద్‌రెడ్డిలు ఈ క్రీడా సామగ్రిని విధ్యార్థులకు అందజేశారు.ఈ సందర్బంగా సురేందర్‌రెడ్డి, వినోద్‌రెడ్డిలు కార్యక్రమాన్ని ఉద్దే శించి ప్రసంగించారు.క్రీడలు శారీరక దేహ ధారుఢ్యానికి ఎంతగానో దోహదప డుతాయన్నారు. అందుకే ప్రతి ఒక్కరు క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాల న్నారు.ఈ కార్యక్రమంలో విధ్యార్థులు, యువకులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌ధరలు

**దేవరకద్ర,ఎప్రిల్ 15 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు శనివారం 4448 కింటాళ్ళ సోన ధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవ చ్చారు. అయితే కింటాల్ సోన ధాన్యానికి అత్యధికంగా రూ.2109 ధర పలి కింది. అలాగేఅతి తక్కువగా రూ.1409 ధరపలికింది.అలాగే 401 కింటాళ్ళ హంస ధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు.కింటాల్ హంస ధాన్యానికి అత్యధికంగారూ.1721 ధర పలికింది. అతి తక్కువగా రూ.1451 ధర పలికింది. అలాగే 77 కింటాళ్ళ ఆముదాలను రైతులు విక్ర యానికి తీసుకవచ్చారు.కింటాల్‌ఆముదాలకు అత్యధికంగా రూ.5779 ధర పలికింది. అతి తక్కువగా రూ.5709 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

# గార్లపాడును వెంటనే మండలంగా ప్రకటించాలి

**మండల సాధన కోసం ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం : సాధన సమితి నేత వెంకటరామిరెడ్డి**

**కోయిల్‌కొండ, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** గార్లపాడు గ్రామాన్ని వెంటనే నూతన మండలంగా ప్రకటించాలని జెఏసి కన్వీనర్ రాముడాయక్, కో కన్వీనర్ వెంకట్రాంరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల సాధన కోసం చేస్తున్న రిలే నిరాహార దీక్షలు శనివారానికి 84వ రోజుకు చేరుకున్న సందర్భంగా వారు మాట్లాడుతూ మండల సాధనకోసం ఉద్యమాన్ని ఉధృ తం చేస్తామని అన్నారు. ఉద్యమం ఉధృతం కాకముందే మండలాన్ని వెంటనే ప్రకటించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మండల సాధన కోసం అన్ని గ్రామాల ప్రజల నుంచి సంపూర్ణ మద్దతు వస్తున్నా కూడా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. ప్రజల ఆకాంక్ష మేరకు గార్ల పాడు గ్రామాన్ని నూతన మండలంగా ప్రకటించాలని వారు ఈసంద ర్భంగా అన్నారు. పరిపాలనా సౌలభ్యం కోసం కోయిల్‌కొండ మండలాన్ని రెండు మండలాలుగా ఏర్పాటు చేయాలని వారు ఈ సందర్భంగా తెలి



మాట్లాడుతున్న మండల సాధన సమితి నేతలు

పారు. కార్యక్రమంలో మండల నేతలు జంగం ఆంజనేయులు, దమాయ పల్లి వెంకటేష్, ఊదరి రవి, వార్డు మెంబర్ కృష్ణయాదవ్, రఘునాయక్, వెంకటేష్, వేమన్న,గుడిసె శేఖర్,లక్ష్మినారాయణ, ఆంజనేయులు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

**మక్తల్,ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లాలోని మక్తల్‌లో ఈసారి రైతులు యాసంగిలో వరిపంట వేసి చాలా నష్టాల్లో ఉన్నారని ప్రాజెక్టుల కింద నీరు వదిలితే పంటలు పండుతాయని ఆశపడి నాట్లు వేశారని కానీ ఈసారి వరి పంట రోగాల బారిన పడి తీవ్రమైన నష్టం జరిగి రైతులు లబోదిబోమంటున్నారని టిడిపి నాయకులు వాపోయారు. శనివారం వారువరి ధాన్యాన్ని పరిశీలించారు. వారు మాట్లాడుతూ పెట్టిన పెట్టుబడి కూడా రైతులకు వచ్చే పరిస్థితులు లేవని కూలీల ధరలు, ఎరు వుల ధరలు పెరిగినా ఎన్నో ప్రయాసాలకోర్చి పంట పండించారన్నారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక దిక్కుతోచని స్థితిలో రైతులు ఉన్నారన్నారు. వరిపంట కోసం 15 రోజులవుతున్నా ధాన్యం కళ్లాల్లోనే మగ్గుతుందన్నారు. రైతులు వర్షం భయంతో బిక్కుబిక్కుమంటున్నార న్నారు. ఇదే అదునుగా భావించి దళారులు రైతుల దగ్గరకు వచ్చి తక్కువ ధరలకు కొనుగోలు చేస్తున్నారని దిక్కులేని పరిస్థితుల్లో రైతు లు దళారు లకు అమ్ముకుని నష్టపోతున్నారన్నారు. ఇకనైనా ప్రభుత్వం, అదికారులు వెంటనే స్పందించి వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి రైతులకు తగి



వరి ధాన్యాన్ని పరిశీలిస్తున్న టిడిపి నాయకులు

నన్ని గన్ని బ్యాగులు ఇవ్వాలని కోరారు. టిడిపి నాయకులు మధు సూద న్‌రెడ్డి, రైతులు రాంరెడ్డి, భూపతిరెడ్డి, ఉమాపతి, లక్ష్మయ్య, సుధాక ర్‌రెడ్డి, రామయ్య, కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

# వాసవీక్లబ్ సేవలు ప్రజల్లోకి విస్తృతంగా చేపట్టాలి

**-వాసవీక్లబ్ రీజియన్ ఛైర్మన్ ఇరువెంటి రమేష్**

**కల్వకుర్తి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** కల్వకుర్తి వాసవీక్లబ్ కేసీజీఎఫ్, కల్వ కుర్తి వాసవీ వనితాక్లబ్ ఆధ్వర్యంలో వాసవీక్లబ్ రీజియన్ ఛైర్మన్ విజిట్ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో మూడు సిమెంట్ బెంచీలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కండె కృష్ణమోహన్‌కు రీజినల్ ఛైర్మన్ ఇరువెంటి రమేష్, వాసవీ వనితా క్లబ్ అధ్య క్షులు చిదిరే శ్రీలక్ష్మి శ్రీనివాసులు అందజేశారు. అంతర్జాతీయ అధ్యక్షులు పాలకుర్తి గాయాత్రి రంగ ప్రకాష్‌ల వివాహ వేడుకలను పురస్కరించుకొని ఐదు మంది పేద మహిళలకు చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నీల లింగం,కలిమిచెర్ల గోపాల్,గుగ్గిళ్ల శంకర్,దాచేపల్లి మనోహర్, మాచి పెద్ది అశోక్, పీఎస్ఎన్ గుప్త, కల్వకుర్తి వాసవీ వనితాక్లబ్ ప్రధాన కార్య



రీజియన్ ఛైర్మన్‌ను సన్మానిస్తున్న దృశ్యం

దర్శి కల్వ లక్ష్మిఆంజనేయులు, కోశాధికారి దుగ్గి ధనలక్ష్మి, అశోక్ తదితరులు ఉన్నారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్షునికి ఘన సన్మానం

**వనపర్తి టౌన్,ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నికైనా మోహన్‌యాదవ్, ఉపాధ్యక్షుడు అనంతరాజు లను అచలపక్ష ఐక్యవేదిక నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అచలపక్ష ఐక్యవేఇక అధ్యక్షుడు సతీష్ యాదవ్ మాట్లాడుతూ అట్ట డుగువర్గాల నుంచి వచ్చిన జగత్పల్లి మాజీ సర్పంచ్, యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు మోహన్ యాదవ్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా ఎన్నికవ్వడం హర్షించదగ్గ విషయమని అన్నారు. మోహన్ యాదవ్ ఒక్కొక్క మెట్టు ఎదుగుతూ సర్పంచ్ నుండి మండల నాయకులుగా, వనపర్తి నియోజకవర్గ నాయ కునిగా ఎదిగి జిల్లా యాదవ సంఘం అధ్య క్షుడు, ఇప్పుడు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కావడం అభినందనీయ మని అన్నారు. మోహన్ యాదవ్ ఇలాంటి పదవులు ఎన్నో అధిరోహించి ప్రజలకు సేవ చేయాలని,ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకోవాలని కోరా రు. వారిపై వనపర్తి న్యాయవాదులు పెట్టిన బాద్యతను సంపూర్ణంగా న్యా యం చేయాలని ఇక్కడికి వచ్చిన అందరు కోరుకుంటున్నారని తెలిపారు.



మోహన్ యాదవ్‌ను సన్మానిస్తున్న అఖిలపక్ష నాయకులు

మాజీ కౌన్సిలర్ సీనియర్ న్యాయవాది నాగేష్,అచల పక్ష ఐక్యవేదిక ఉపా ధ్యక్షుడు వెంకటేశ్వర్లు, సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు జానంపేట రాము లు, సీనియర్ నాయకులు మెంటెపల్లి రాములు, సీపీఐ కార్యదర్శి రమేష్, వైఎస్సార్ టీపీ యువత అధ్యక్షుడు బొడ్డుపల్లి సతీష్, ఎరుకలి సంఘం ఉపాధ్యక్షుడు ఎల్లయ్య, యాదవ సంఘం రాములు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఆత్మీయసమ్మేళనానికి తరలిరండి

**-ఎంపీపీ, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు**

**దేవరకద్ర,ఎప్రిల్ 15 ప్రభాతవార్త:** హైద్రాబాద్‌లో ఆదివారం జరిగే బీఆర్ ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల ఆత్మీయసమ్మేళనానికి హైద్రాబాద్‌లో ఉంటు న్న దేవరకద్ర మండలానికి చెందిన పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి రావాలని యంపీపీ కుర్వ కెంగూరి రమాశ్రీకాంత్ యాదవ్,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జెట్టి నరసిం హ్మారెడ్డిలు కోరారు.దేవరకద్రలో వారు శనివారం మాట్లాడారు.హైద్రాబాద్‌లోని సైదాబాద్ వద్ద నున్న చంపాపేట మంద నరసింహ్మారెడ్డి గార్డెన్‌లో ఉదయం 10లకు ఈ బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల ఆత్మీయసమ్మేళం నిర్వహిస్తున్నారన్నారు.కావున హైద్రాబాద్‌లో ఉంటున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆత్మీయసమ్మేళనానికి అధికసంఖ్యలో తరలి రావాలని వారు కోరారు.

## నేడు మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష



డీఈఓ గోవిందరాజులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లాలోని కోడేరు, వెల్దండ మోడల్ స్కూళ్లలో 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి 6వ తరగతి ప్రవేశాలకు ఆదివారం ప్రవేశ పరీక్ష నిర్వహించ నున్నట్లు నాగర్‌కర్నూల్ డీఈఓ డాక్టర్ గోవింద రాజులు పేర్కొన్నారు. ఉద యం 10 గంటల నుంచి 12 గంటల వరకు 6వ తరగతి ప్రవేశ పరీక్ష, 7 నుంచి 10వ తరగతులకు మధ్యాహ్నం2 గంటల నుంచి 4గంటల వరకు పరీక్షలు ఉంటాయని ఆయన తెలిపారు. 1397 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరు కానున్నట్లు ఆయన పేర్కొన్నారు. మోడల్ స్కూళ్లలో ప్రవేశాలకు నిర్వహించే ఎంట్రెన్స్ టెస్ట్ మోడల్ స్కూల్‌లో ఉన్న కోడేరు మరియు వెల్దండ మండల కేంద్రాల్లో నిర్వహిస్తున్నామని, మే 15వ తేదీన పరీక్ష ఫలితాలు ప్రకటిస్తామన్నారు. జూన్ 1నుంచి తరగతులు ప్రారంభమవుతాయన్నారు. హాల్ టికెట్లు అధి కారిక వెబ్‌సైట్‌లోడౌన్‌లోడ్ చేసుకోవచ్చునని, పూర్తి వివరాలకు సంబంధిత మోడల్ స్కూల్ ప్రిన్సి పాల్స్‌ను సంప్రదించాలని డీఈఓ పేర్కొన్నారు.

## అగ్ని ప్రమాదాలపై ప్రజలకు అవగాహన



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** అగ్ని ప్రమాదాలు జరిగి నప్పుడు ప్రజలు సరైన సమయస్ఫూర్తి ప్రదర్శించడం వల్ల భారీ ప్రాణ ఆస్తి నష్టాలను నివారించవచ్చునని జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి కృష్ణ మూర్తి అన్నారు. ఏప్రిల్ 14న జిల్లాలో అగ్నిమాపక శాఖ ద్వారా చేపడు తున్న అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం స్థానిక బస్టాండ్ ఆవరణలో అగ్నిమాపక నివారణను ప్రయోగాత్మక ప్రదర్శన ద్వారా చూపించారు. అగ్ని రాజుకుంటే ఏ విధంగా నష్ట నివారణ చేపట్టా లి, మంటలను ఏ విధంగా అదుపులోకి తీసుకోవాలో ప్రదర్శన రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఆర్టీసీ క్యాంటిన్, వాహనాల పార్కింగ్, పక్కనే ఉన్నచిరు వ్యాపారులు,దుకాణం దారులకు ఈమంటల నివారణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది ఉన్నారు.

## మండలంలోని 102 పోలింగ్ కేంద్రాల బూత్ అధికారుల సమావేశం

**వనపర్తి టౌన్,ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయంలో వనపర్తి మండలంలోని 102 పోలింగ్ కేంద్రాలకు సంబం దించి బూత్ అధికారులతో (బీఎల్ఓ ఎస్) సమావేశం నిర్వహించడం జరి గింది. ఈ సందర్భంగా తహసిల్దార్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ గత సంవత్సరం 05/01/20222 నుండి 05/01/2023 వరకు డెత్/షిఫ్టెడ్/ రిపీటెడ్ కారణాల వల్ల ఇప్పటి వరకు తొలగించబడిన ఓటర్ల జాబితాను, ఒకసారి పరిశీలించి ఎవరైనా అర్హులైన వ్యక్తులు తొలిగిపోతే అటువంటి ఓటర్లను గుర్తించి మరలా నమోదు చేయాలని సూచించారు. అలాగే ప్రస్తుత ఓటర్ లిస్టులో ఉన్న 1400 ఓటర్ల వయస్సు తప్పుగా నమోదు చేసి అటువంటి వారి ఇంటికి వెళ్లి ఫారం-8 ద్వారా వయస్సు, వివరాలు సేకరించివాటిని కరెక్ట్‌చేయడం గురించి చర్చించారు. కొత్త ఓటర్ల నమోదు, పైన కూడా ఈ సమావేశంలో చర్చించారు.

## డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో సీపీఆర్ శిక్షణ కార్యక్రమం



సీపీఆర్ పై శిక్షణ ఇస్తున్న డా.హరినాథ్‌రెడ్డి

**వీపనగండ్ల,ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని రైతు వేదిక దగ్గర గుండెపోటు వచ్చినప్పుడు దాని నివారణకు ఎలా చేయాలనే దానిపై సీపీఆర్ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. శనివారం మండల వైద్యాధికారి డా.వంశీకృష్ణ ఆధ్వర్యంలో సీపీఆర్ అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది. మండల కేంద్రంలోని అన్ని శాఖల ఉద్యోగస్థులకు అవగాహన కల్పించారు. రాష్ట్రస్థాయిలో శిక్షణ పొందిన డా.హరినాథ్ రెడ్డి తమ సిబ్బందితో గుండెపోటు వచ్చినప్పుడు సీపీఆర్ ఎలా చేయాలో శిక్షణ ఇచ్చారు. ఈకార్యక్రమంలో మండల వైద్యాధికారి డా.వంశీకృష్ణ, ఎంపీడీఓ కథలప్ప, ఎస్సై రామన్ గౌడ్, గ్రామ సర్పంచ్ వంగూరు నరసింహా రెడ్డి, మండల రైతు బంధు సమితి అధ్యక్షుడు ఎత్తం కృష్ణయ్య, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు పనుల దగ్గర నీడ కల్పించాలి



నిరసన తెలుపుతున్న ఉపాధి కూలీలు

**వనపర్తి రూరల్,ఏప్రిల్15 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా చిట్యాల గ్రామంలో ఉపాధి కూలీలకు పనుల దగ్గర టెంట్లు వేసి నీడ కల్పించాలని, ఎండ తీవ్రంగా ఉన్న దృష్టా, ప్రతి కూలీ మనిషికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇవ్వాలని, ప్రతి జాబ్ కార్డుకు 100 నుంచి200 రోజులకు పని దినాలు పెంచాలని, రోజుకూలీ రూ.600 ఇవ్వాలని, మంచి నీళ్ల ఇవ్వాలని తదితర డిమాండ్ లతోప్లె కార్డులతో నిరసనతెలిపి గ్రామపంచాయితీ కార్యదర్శి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేకల ఆంజనేయులు, వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి,కూలీలు నరసింహ, శ్రవంతి, చెన్ రాయుడు, కవిత, చెన్నయ్య, బాలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## దేవరకద్రలో ప్రజలకు మజ్జిగ పంపిణీ



**దేవరకద్ర,ఎప్రిల్ 15 ప్రభాతవార్త:** దేవరకద్రలో శనివారం స్థానికుడైన అరుణ్‌కుమార్ ప్రజలకు మజ్జిగను పంపిణీ చేశారు. అయ్యప్ప విషు సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా లక్ష మందికి మజ్జిగను పంపిణీ చేయాలని నిర్ణయించారు. అట్టి ఆదేశాను సారం స్థానికుడైన అరుణ్‌కుమార్ దేవరకద్రలో ప్రజలకు ఈ మజ్జిగను పంపిణీ చేశారు.స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని తహశీల్దార్ జ్యోతి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకటేశ్‌తో పాటు వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

## 5వ రోజుకు చేరిన విఓఎల నిరవధిక సమ్మె




బంట్వారం మండల కేంద్రంలో 5వ రోజు చేరిన నిరవధిక సమ్మె చేస్తున్న వీఓఏలు

**కోట్‌పల్లి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :** బంట్వారం మండల కేంద్రంలో గత ఐదు రోజుల నుంచి వీఓఏలా నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వీఓఏలా సంఘం నాయకులు నర్సిములు అన్నారు. శనివారం నాడు నిరవధిక సమ్మెలో భాగంగా అయన మాట్లాడారు. మండలంలో వివిధ గ్రామాలల్లో పని చేస్తున్న వీఓఏలు పని చేస్తున్నారని కనీస వేతనం రూ.18000, ఇవ్వాలని అయన ప్రభుత్వని డిమాండ్ చేశారు. అనంతరం బీజెపి సీనియర్ నాయకులు బసిరెడ్డి వీఓలకు మద్దతూ తెలి అయన మాట్లాడారు. గ్రామాలల్లో పని చేస్తున్న వీఓఏలా న్యాయమైన డిమాండ్‌లను అమలు చేయాలన్నారు. వీఓఏలకు రూ 4000, ఇస్తే ఏమి సరిపోతుందన్నారు. నిత్యవసర ధరలు పెరిగిపోవడంతో నాలుగు వేల రూపాయాలు ఏమి సరిపోవడం లేదని కనీస వేతనం రూ. 18000, పెంచాలని అయన ప్రభుత్వని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మహేష్, ప్రధాన కార్యదర్శి మల్లేశం, సుభాష్, రాజు, వీఓఏలు లాలయ్య, ప్రవీణ్, మచ్చెందర్, వీరేశం, రామక్రిష్ణ, నరేందర్, సూనంద, రాజవర్ధన్‌రెడ్డి, మల్లప్ప పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉంటా : బిఎంఆర్



**చౌడపూర్ ఏప్రిల్15, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో బిఎంఆర్ ఫౌండేషన్ కార్యాలయంను డిసిసిబి చైర్మన్ మనోహర్ రెడ్డి ప్రారంభించారు. బిఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ప్రజలకు అందుబాటులో ఉంటానని, బిఆర్ఆర్ ఫౌండేషన్ ద్వారా పేదలకు లబ్ధి పొందేలా కృషి చేస్తానని మనోహర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ అనంతయ్య, ఎంపిటిసి రాంలాల్, నాయకులు కొండన్న, మలే కృష్ణ గౌడ్, నర్సింలు, వినోద్, అశోక్, వెంకటయ్య, చంద్రయ్య, డాక్టర్ నర్సింలు, రఘు, పుర్సంపల్లి, శ్రీను, చెన్నయ్య, నర్సింలు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కార్యకర్తకు ఆర్థిక సహాయం

**చౌడపూర్ ఏప్రిల్15, ప్రభాతవార్త :** మండల కేంద్రానికి చెందిన మొలిగిద్ద పెంటమ్మ మరణించడంతో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తకు అండగా వారి కుటుంబానికి ఎమ్మెల్యే మహేష్ రెడ్డి మరియు డిసిసిబి చైర్మన్ మనోహర్ రెడ్డి, బాధిత కుటుంబ సభ్యులకు 5వేల రూపాయల చొప్పున స్థానిక నాయకుల ద్వారా ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శివకుమార్, గ్రామపెద్దలు పాల నర్సింలు, కృష్ణయ్య, యాదయ్య, వార్డు సభ్యులు అశోక్, రామ కృష్ణ, దాసు, రమేష్, నర్సింలు, ప్రభు బిఆర్ఎస్ కార్యకర్తలు, పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణను జయప్రదం చేయండి



కరపత్రం విడుదల చేసిన నాయకులు

**బషీరాబాద్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణను జయప్రదం చేయాలని కెవిపిఎస్ ప్రజా సంఘాల నాయకులు తెలిపారు. బషీరాబాద్ మండల పరిధిలోని గొట్టిగ కలాన్ గ్రామంలో ఈ నెల 21వ తేదిన ఉదయం 11గంటలకు ర్యాలీ నిర్వహించిన అనంతరం బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులు కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సోమరపు రవి పాల్గొనున్నట్లు పేర్కొన్నారు. అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ సందర్భంగా తాండూర్ పట్టణంలో శనివారం కరపత్రం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి సోమరపు రవి, సిఐటియూ జిల్లా అధ్యక్షులు ఆర్ మహిపాల్, సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్, బషీరాబాద్ మండల అధ్యక్షులు సురేష్, ప్రకాష్, మొగులప్ప తదితరులు పాల్గొన్నారు.

## తట్టెపల్లిని మండల కేంద్రంగా సాధించేవరకు పోరాటం

### -మండల సాధన సమితి ఉపాధ్యక్షులు శంకర్

**పెద్దేముల్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** తట్టెపల్లిని మండల కేంద్రంగా సాధించేవరకు తమ పోరాటం ఆగదని మండల సాధన సమితి ఉపాధ్యాక్షులు శంకర్, మాజీ డైరెక్టర్ ప్రభుకుమార్ అన్నారు. పెద్దేముల్ మండలం తట్టెపల్లి చౌరాస్తాలో మండల సాధన సమితి సభ్యులు చేపట్టిన రిలే నిరహరదీక్ష శనివారంతో 8వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్ణాటక బార్డర్‌లో ఉండటమే కాకుండా గిరిజన ప్రాంతమైన తట్టెపల్లి అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని ఆందోళన వ్యక్తంచేశారు. విద్య, వైద్యంకు దూరంగా ఉన్న తట్టెపల్లిని మండల కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మహబూబ్, హాజీపటేల్, హబీబ్, పండరి, సలీం, ముబారక్, రవి, సాజిద్, నజీర్, ఖలీల్, రామప్ప, చంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.




రిలే నిరహర దీక్షలో పాల్గొన్న నాయకులు, గ్రామస్థులు

# నియోజకవర్గంలో పుంజుకుంటున్న వైఎస్సార్‌టీపీ

**షాద్‌నగర్, ఏప్రిల్ 15, (ప్రభాతవార్త) :** తెలంగాణ రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు రాబోతుండటంతో అటూ అధికార పార్టీ నుంచి ఇటూ ప్రధాన ప్రతిపక్ష పార్టీలతో పాటు చిన్న చిన్న పార్టీలు ఎన్నికల్లో తన పట్టు నిలుపుకోవాలని చూస్తున్నాయి. అదేవిధంగా షాద్‌నగర్ నియోజకవర్గంలో సహితం అధికార పార్టీ, ప్రధాన ప్రతిపక్ష పార్టీలు సహితం తమ పట్టును కోల్పోకుండా నిత్యం ప్రజల్లోకి వెళుతున్నాయి. ప్రజల్లో పట్టు సంపాదించుకోవడానికి తమ తమ ప్రయత్నాలు మొదలు పెట్టాయి. అందులో భాగంగానే నియోజకవర్గంలో వైఎస్సార్ టీపీ పార్టీ కోఆర్డినేటర్ ఎం.డి.ఇబ్రహీం ఆధ్వర్యంలో ఆ పార్టీ సహితం క్రమం క్రమంగా ప్రస్తుతం నియోజకవర్గంలో వైఎస్సార్ టీపీ పార్టీ ఎదుగుదలను ప్రధానంగా రెండు విదాలుగా చెప్పుకోవచ్చని, పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిలమ్మ చేపట్టిన ప్రజా ప్రస్థానం పాదయాత్రకు ముందు.., తరువాత... అన్ననట్లు ఉందని ఆ పార్టీ కార్యకర్తలు వివరిస్తున్నారు. గత అక్టోబర్ వరకు నామమాత్రంగా కొనసాగిన పార్టీ కార్యక్రమాలు నియోజకవర్గంలో రామేశ్వరం, కిషన్‌నగర్, హాజీపల్లి, షాద్‌నగర్, ఎల్లికట్ట, మొగిలిగిద్ద, కొందుర్గు, లాల్‌పహాడ్ మీదుగా సాగిన వైఎస్ షర్మిలమ్మ పాదయాత్ర తరువాత ఆ పార్టీ నియోజకవర్గంలో క్రమంగా పుంజుకోవడం మొదలైంది. నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎం.డి.ఇబ్రహీం ఆధ్వర్యంలో పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

ఎన్ని ఒడిదుడుకులు వచ్చిన పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిలమ్మ అప్పజెప్పిన కార్యక్రమాలను నియోజకవర్గంలో విజయవంతం చేయడంలో కృషి చేస్తున్నారు. నియోజకవర్గంలో కేశంపేట, కొందుర్గు, చౌదరిగూడ, ఫరూఖ్‌నగర్, కొత్తూరు, నందిగామ ఇలా అన్ని మండలాల్లో పార్టీ నాయకులను, కార్యకర్తలను బలోపేతం చేస్తున్నాడు. పార్టీలో సామాన్య కార్యకర్తల నుంచి నాయకుల వరకు అందరిని ప్రతినిత్యం ప్రజల్లోకి పంపిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ, పార్టీ సిద్ధాంతాలు, వైఎస్ షర్మిలమ్మ చేపట్టబోయే పథకాల గురించి ప్రజలకు వివరిస్తున్నారు. ముఖ్యంగా వైఎస్ షర్మిలమ్మ చేపట్టిన ప్రజాప్రస్థానం పాదయాత్ర నియోజకవర్గంలో దిగ్విజయం చేయడంలో ఎం.డి.ఇబ్రహీం ఎంతో కష్టపడటంతో పార్టీ అధిష్టానంలో, వైఎస్ షర్మిలమ్మ వద్ద మంచి మార్కులు సాధించాడు. ఇక అప్పటి నుంచి నేటి వరకు ఏదో ఒక కార్యక్రమాన్ని చేపడుతూ పార్టీని మరింత బలోపేతం చేయడంలో తీవ్రంగా శ్రమిస్తున్నాడు.

**అధికార, ప్రతిపక్షా పార్టీలకు గట్టి సవాల్...**

నియోజకవర్గంలో వైఎస్సార్ టీపీ పార్టీ చాప కింద నీరులా నిరంతరం ప్రజలతో మామేకమవుతుండటంతో అధికార, ప్రతిపక్షా పార్టీలకు గట్టి సవాల్‌గా మారే అవకాశం లేకపోలేదని పలువురు అంచనా వేస్తున్నారు. వైఎస్సార్ పార్టీ ఎదుగుదల ఇతర పార్టీల ఓటు బ్యాంక్ పై తీవ్ర ప్రభావం చూపించబోతుందని, మున్ముందు ఆపార్టీ నాయకులు చేసే కార్యక్రమాలతో మరింత జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందని విశ్లేషకులు వాపోతున్నారు. ఇప్పటికే వైఎస్ షర్మిలమ్మ నియోజకవర్గంలో పాదయాత్ర చేపట్టినప్పుడు తన ప్రసంగాలతో పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లడంతో కార్యకర్త ల్లో జోష్ పెరిగింది. దీంతో అధిష్టానం ఏ కార్యక్ర మాన్ని తలపెట్టిన నియోజకవర్గంలో ఘన విజయం చేస్తున్నారు.

# వైభవంగా లక్ష్మీనారాయణ స్వామి కల్యాణం

### -హాజరైన ప్రజాప్రతినిధులు

**తలకొండపల్లి ఏప్రిల్15, ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో కొలువైన శ్రీ లక్ష్మీదేవి సమేత లక్ష్మీనారాయణ స్వామి కళ్యాణోత్సవం శనివారం కన్నుల పండుగగా అంగరంగ వైభవోపేతంగా జరిగింది. ఇక్కడ స్వామి వారికి ప్రతి ఏటా ఏప్రిల్ మాసంలో మూడు రోజుల పాటు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తుంటారు. ఈ బ్రహ్మోత్సవాలు ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తుల సౌకర్యార్థం విశాల వసతులు ఏర్పాటు చేశారు. ఆలయ ప్రాంగణాన్ని చదును చేసి చలువ పందిర్లు, మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేశారు. ఈ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలు, వివిధ రకాల పుష్పాలతో పచ్చటి తోరణాలతో అందంగా తీర్చిదిద్దారు. ఆలయ మండపంలో శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఉత్సవ విగ్రహాలను పట్టువస్త్రాలతో అలంకరించారు. ఈ కళ్యాణంలో మంత్రోచ్చరణలతో మంగళవాయిద్యాలు, మేళ తాళాలు వేదమంత్రాలతో స్వామివారి కల్యాణాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు. ఈ కళ్యాణోత్సవానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మాజీ బిసి కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి, జడ్పిటిసి ఉప్పల వెంకటేష్, ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దోకూరు ప్రభాకర్ రెడ్డి, ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి, మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్ యాదవ్, జడ్పి కోఆప్షన్ సభ్యులు ముజీబుర్ రహేమాన్‌లు హాజరయ్యారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కళ్యాణాన్ని తిలకించి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు వారిని ఆలయ మర్యాదలతో శాలువాలతో ఘనంగా



సత్కరించారు. ఈ కళ్యాణోత్సవానికి తలంబ్రాలతో పెద్ద సంఖ్యలో హాజరై కళ్యాణాన్ని తిలకించి స్వామివానిపి దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు బుసిరెడ్డి రఘుమారెడ్డి, మొగిలి శెట్టి జగన్‌ల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో స్వామివారిని పల్లకి సేవ, బండ్లు తిప్పుట కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మాజీ చైర్మన్ అంజన్ రెడ్డి, వెల్జాల్ ఎంపిటిసి అంబాజీ, మాజీ ఎంపిటిసి శ్రీనివాసమూర్తి, లక్ష్మారెడ్డి, రఘు, శేఖర్ రెడ్డి, శ్రీనివాసులు, లక్ష్మయ్య, సంతోష, యాదయ్య, వెంకటయ్య, మల్లేష్, మహేష్, శేఖర్, రాము, శేఖర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, పాండు, ఆంజనేయులు, శ్రీశైలం యాదవ్, పాండు ప్రసాద్, కుమార్, శేఖర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, అంజయ్య, ఖాజా, రమేష్, తదితరులు ఉన్నారు.

# కులమత విభేదాలు లేని సమాజం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

### -కాంగ్రెస్ మైనార్టీ నేత ఫయూం



ఇఫ్తార్ విందులో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు

**శంషాబాద్ ఏప్రిల్15, ప్రభాతవార్త :** కులమత, విభేదాలు లేని సమాజం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని జాతీయ కాంగ్రెస్ మైనార్టీ నాయకుడు ఏపి ఇంచార్జీ ఫయూం పేర్కొన్నారు. శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గ్రామ ఉప సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం నర్కుడ మైనార్టీలకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఫయూంతో పాటు పిసిసి జనరల్ సెక్రెటరీ బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....కులమత విబేధాలు లేని సమాజం కోసం కాంగ్రెస్ పార్టీ ఎంతో కృషి చేసిందని అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను కులమాతల పేరుతో విడదీసి పబ్బం గడుపుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ప్రజలను విడదీసి పాలించే విధానాన్ని అవలంభిస్తున్నదని ఇది సమాజానికి మంచి కాదని సూచించారు. రాష్ట్రంలో కేంద్రంలో ఉన్న ప్రభుత్వాలకు బుద్ధి చెప్పడానికి ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీని బలపరచాలని సూచించారు. శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శేఖర్ యాదవ్ మాట్లాడుతూ...తెలంగాణలో ప్రజలు పాలు నీళ్ల వల్లే కలిసిమెలిసి జీవిస్తున్నారని కాని బీఆర్ఎస్ ,బిజెపిలు తమ స్వార్థ రాజకీయం కోసం ప్రజల మధ్యన చిచ్చుపెట్టి లబ్ధి పొందుతున్నాయని అన్నారు. ఈ రెండు పార్టీలకు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉన్నదని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సాలెం శ్రీనివాస్ గౌడ్, జల్లపల్లి నరేందర్, పి సంజయ్ యాదవ్, గడ్డం మల్లేష్ యాదవ్, చిలకమర్రి మహేందర్, కోటేష్ గౌడ్, ధనుంజయ్, కాలేద్, ఫకుద్దీన్, అలీబేగ్, ముఖిద్ పటేల్, జాఫర్, క్రము, ఖలీల్, సలీం, అజీజ్, ఆసిఫ్, బాబర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సామూహిక శ్రీమంతాలు



**తలకొండపల్లి ఏప్రిల్15, ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల సమీపంలోని దేవకి గార్డెన్‌లో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్, మండల పరిషత్ ,మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సామూహిక శ్రీమంతాలు ఘనంగా నిర్వహించారు. జడ్పిటిసి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మంజుల దంపతులు, ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ్, వైస్ ఎంపిపి శ్రీనివాస్ రెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా జడ్పిటిసి వెంకటేష్ మాట్లాడుతూ....నిరుపేద విద్యార్థులు చదువులకు చారిటబుల్ ట్రస్ట్ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని ఆయన అన్నారు. సామూహిక శ్రీమంతాలు చేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. తన జీవతం పేద ప్రజల కోసమేని పేర్కొన్నారు. నియోజకవర్గంలో 38 హెల్త్ క్యాంప్‌లు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ అధికారినిలు, సూపర్‌వైజర్లు మమత, కవిత, తిరుమల, బాలమణి, పద్మ, సరళ, పార్వతి, అంగన్‌వాడీ టీచర్లు, సర్పంచ్ లలిత జ్యోతయ్య, కిష్టమ్మ, లక్ష్మణ్ నాయక్, ఎంపిటిసిలు జోగు రమేష్, అంబాజీ, మాజీ ఎంపిటిసి శ్రీనివాసమూర్తి, సింగిల్ విండో చైర్మన్ దేవుళ్ల నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు వెంటనే కరువు భత్యం అమలు చేయాలి: అంజయ్య



ఉపాధి హామీ పనులను పరిశీలిస్తున్న అంజయ్య

**యాచారం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు వేసవి దృష్టా ప్రభుత్వాలు వెంటనే కరువు భత్యం అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పి. అంజయ్య డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని మొగుళ్లవంపు గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో భాగంగా కూలీలకు కనీన మౌళిక సౌకర్యాలు కల్పించకుండా ప్రభుత్వాలు కూలీలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయన్నారు. పని ప్రదేశంలో కూలీలకు టెంట్లు, మంచి నీరు సౌకర్యం కల్పించాలని, మెడికల్ కిట్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. వేసవి నేపధ్యంలో ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న కూలీలకు కరువు భత్యం అమలు చేయడంతో పాటు ఉపాధి కూలీలకు పరికరాలు అందించాలని, మేట్‌లకు పారితోషికం పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుష్ప, మంజుల, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## కెసిఆర్ సంక్షేమ పథకాలతో పల్లెలకు కొత్త శోభ

### - కేశంపేట ఎంపీపీ రవీందర్‌యాదవ్



గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీలు

**షాద్‌నగర్, ఏప్రిల్ 15, (ప్రభాతవార్త) :** ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలతో పల్లెలకు కొత్త శోభ ఏర్పాడుతుందని, ప్రతి పల్లె అభివృద్ధి వైపు దూసుకుపోతుందని కేశంపేట ఎంపీపీ రవీందర్‌యాదవ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని మంగళిగూడ గ్రామంలో నూతనంగా నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవనానికి ఎంపీపీ రవీందర్‌యాదవ్, జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డిలు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ రవీందర్‌యాదవ్ మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రతి పల్లె అభివృద్ధి చేందాలన్న ఆశయంతో ముఖ్యమంత్రి కేసీఆర్ తండాలను, చిన్న చిన్న గ్రామాలను గ్రామ పంచాయతీలుగా తీర్చి దిద్దారని అన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం, వాటి పరిపాలన సౌలాభ్యం కోసం నూతన ఏర్పాడ్డ ప్రతి గ్రామపంచాయతీలో నూతన భవనాలను ఏర్పాటు చేసుకునేలా నిధులు విడుదల చేస్తున్నారని ఆయన వివరించారు. అందులో భాగంగానే మంగళిగూడ గ్రామానికి నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ఎన్ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.20లక్షల వ్యయంతో నిర్మిస్తున్నామని ఆయన తెలిపారు. అనంతరం గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణం చేపట్టడానికి కృషి చేసిన ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌కు గ్రామ సర్పంచి, గ్రామస్థులు తదితరులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి భట్టు ఇందిరమ్మ, ఎంపీడీఓ రవీచంద్ర కుమార్‌రెడ్డి, ఎంపీఓ నర్సింహులు, షాద్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణగౌడ్, పీఏసీఎస్ కొత్తపేట వైస్ చైర్మన్ అంజిరెడ్డి, ఉప సర్పంచి సరస్వతి, వార్డు సభ్యులు బాల్‌రెడ్డి, మంజుల, పెంటయ్య, శ్రీవాత్స, కోఆప్షన్ సభ్యుడు జమాల్‌ఖాన్, కొత్తపేట సర్పంచి నవీన్‌కుమార్, ఎంపీటీసీలు దిద్దెల లక్ష్మయ్యలక్ష్మమ్మ, మల్లేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వైస్ చైర్మన్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**తలకొండపల్లి ఏప్రిల్15, ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామానికి చెందిన పిఎసిఎస్ వైస్ చైర్మన్ కూన రవికుమార్ మాతృమూర్తి అచ్చమ్మ శనివారం మృతి చెందింది. అచ్చమ్మ మృతి విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ వెల్జాల్ చేరుకుని అచ్చమ్మ భౌతిక ఖాయానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం వారి కుమారుడు యాదయ్యను పరామర్శించి ధైర్యం చెప్పారు. పరామర్శించిన వారిలో జడ్పిటిసి ఉప్పల వెంకటేష్, ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్, మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్ యాదవ్, జిల్లా కో ఆప్షన్ సభ్యులు ముజీబుర్ రహెమాన్, సర్పంచ్‌లు జోలం జయమ్మ, వెంకటయ్య, బీఆర్ఎస్ నాయకులు విజయ్ కుమార్ రెడ్డి, లింగం గౌడ్, స్థానిక ఎంపిటిసి అంబాజీ, ఉప సర్పంచ్, అజీజ్, నాయకులు కృష్ణయ్య, రవి, తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### - రోడ్లపై చెత్తను వేస్తే చర్యలు
### - మున్సిపల్ కమిషనర్ శంకర్‌సింగ్



కాలనీలో పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్.

**తాండూరు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తాండూరు మున్సిపల్ కమిషనర్ శంకర్‌సింగ్ తెలిపారు. రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ బహిరంగంగా చెత్తను పారబోస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. శనివారం మున్సిపల్ కమిషనర్ శంకర్‌సింగ్, శానిటరి ఇన్‌స్పెక్టర్ ఉమేష్ కుమార్, మున్సిపల్ జవాన్‌లతో కలిసి పట్టణంలో పర్యటించారు. పట్టణంలోని సిసిఐ కాలనీలో పర్యటించిన కమిషనర్ పరిశుధ్య పనులను పరిశీలించారు. కాలనీలో రోడ్లపై చెత్తను వేయడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. కానీలో ఆరుబయట చెత్తను పారబోసిన కిరాణ దుకాణాల నిర్వాహకులకు సుమరు రూ.2 వేలు జరిమానా విధించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పట్టణంలో వాణిజ్య వ్యాపారస్తులు, గృహిణులు చెత్తను రోడ్లపై ఆరుబయట పారవేస్తే జరిమానాలు విధించడం జరుగుతుందని హెచ్చరించారు. మున్సిపల్ వాహనాలకు మాత్రమే చెత్తను అందించాలని కమిషనర్ సూచించారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**బషీరాబాద్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** విద్యుత్ ఉప కేంద్రాలలో లైన్లు మరమ్మత్తులు నిర్వహిస్తున్నట్లు తాండూర్ డిఈఈ, ఓపి తెలిపారు. బషీరాబాద్, యాలాల మండలాల విద్యుత్ ఉప కేంద్రాలలో ఆదివారం ఉదయం 08గంటల నుండి మధ్యాహ్నం 03గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలదన్నారు.

## రోడ్డు నిబంధనలు పాటించి ప్రమాదాలను అరికడదాం



బొల్లార్డ్స్ ను ఏర్పాటు చేస్తున్న సీఐ

**షాబాద్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :** రోడ్డు నిబంధనలు పాటించి, ప్రమాదాలను అరికడదామని షాబాద్ పోలీస్ ఇన్స్పెక్టర్ గురువయ్యగౌడ్ తెలిపారు. శనివారం మండల పరిధిలోని సీతారాంపూర్, ఆస్పల్లిగూడ, అంతారం, కుర్వగూడ, సర్దార్‌నగర్ గేట్ల వద్ద రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ట్రాఫిక్ చేవెళ్ల పోలీసులతో కలిసి షాద్‌నగర్–కంది రహదారిపై బొల్లార్డ్స్ ఏర్పాటు చేశారు. బొల్లార్డ్స్ ఏర్పాటుతో రహదా రులపై వేగంగా వస్తున్న వాహనాలను డ్రైవర్ వేగం తగ్గించి నడపడం వల్ల చాలా వరకు ప్రమాదాల నివారించవచ్చు అన్నారు. సాధారణంగా గేట్లు, చౌరస్తా, యూటర్న్‌ల వద్ద వాహనాలు వేగంగా వస్తూ ఉండటంతో మలుపు తిరుగుతున్న వాహనాలకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున బొల్లార్డ్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యం చేరుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కొత్తూర్‌లో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, రంజాన్ తోఫా పంపిణీ



కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

**కొత్తూర్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :** కొత్తూర్ మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, చెక్కులతో పాటు రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఎంపీపీ పిన్నింటి మధుసూదన్‌రెడ్డి, జడ్పీటీసీ శ్రీలత సత్యనారాయణతో కలిసి లబ్దిదారులకు చెక్కులను అందజేశారు. రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి దేశంలోని ఇతర రాష్ట్రాల ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ రాములు, మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య దేవేందర్‌యాదవ్, వైస్ ఎంపీపీ శోభాలింగంనాయక్, కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, సర్పంచులు మామిడి వసుందరమ్మ, అజయ్‌నాయక్, కాట్న రాజు, రవి నాయక్, ఎంపీటీసీ దేశాల అంజమ్మ, చిర్ర మధుసూదన్‌రావు, పీఏసీఎస్ డైరెక్టర్ ఎమ్మె అజయ్, నరేందర్‌రెడ్డి, వడ్డె మహేష్, కుమ్మరిగూడెం పాండు, వెంకటయ్య, నరసింహా తదితరులు ఉన్నారు.

## దళిత రత్న అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం

**ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** పోచారం మున్సిపల్ కమిషనర్ ఎ. సురేశ్‌తో పాటు కౌన్సిలర్ చింతల రాజశేఖర్‌లకు అంబేద్కర్ జయంతి సందర్భంగా నగరంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం దళిత రత్న అవార్డు ఇవ్వడం పట్ల చైర్మన్ బి. కొండల్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మున్సిపల్ కార్యాలయం వద్ద శనివారం కమిషనర్‌తోపాటు కౌన్సిలర్‌కు శాలువా కప్పి సత్కరించి అభినందనలు తెలిపారు. ఇలాంటి అవార్డులు మరెన్నో సాధించాలని ఆకాంక్షించారు. అంబేద్కర్ 132 వ జయంతి సందర్భంగా నగరంలోని లోయర్ ట్యాంక్ బండ్‌లో రాష్ట్ర ప్రభుత్వంచేత నిర్వహంచబడిన కార్యక్రమంలో ఆయా రంగాల్లో ఉత్తమ సేవలు అందించిన దళిత పౌరులకు ఇచ్చే దళిత రత్న అవార్డును పోచారం మున్సిపల్ కమిషనర్‌గా ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తున్న అర్ర సురేశ్‌కు, మున్సిపల్ 3 వ వార్డు కౌన్సిలర్ చింతల రాజశేఖర్‌కు రావడం పట్ల మున్సిపల్ చైర్మన్ సంతోషం వ్యక్తం చేస్తూ వారికి శాలువా కప్పి సత్కరించారు. వీరిద్దరికి దళిత రత్న అవార్డు రావడం మున్సిపల్‌కే గర్వకారణమని చైర్మన్ కొండల్ రెడ్డి అన్నారు. దళిత రత్న అవార్డు పొందిన వారిని అభినందించిన వారిలో మున్సిపల్ మేనేజర్ నర్సింహులు, ఏఈ. నరేశ్, సురేందర్‌రెడ్డిలతో పాటు మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.



.అంబేద్కర్ జయంతి సందర్భంగా దళిత రత్న అవార్డు పొందిన కమిషనర్, కౌన్సిలర్‌ను శాలువా కప్పి సత్కరించిన చైర్మన్ బి. కొండల్ రెడ్డి.